మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284


రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
నేషనలిస్ట్ వాయిస్
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 72 | 06 శుక్రవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


### కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు

## అమలు నెరవేర్చిందా?

### బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

### ప్రచారంలో హామీలు గుప్పించిన బండి



**కరీంనగర్,ఫిబ్రవరి5 (నేషనలిస్ట్ వాయిస్):**

మున్సిపాలిటీల్లో బిజెపిని గెలిపిస్తే నిధుల వరద పారిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మున్సిపాలిటీలకు వచ్చేది కేంద్ర నిధులేనని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని, మున్సిపల్ ఎన్నికల్లో భాజపాని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు.

మిగతా 2 లో

### కాంగ్రెస్‌కు ఓటేస్తేనే

## అభివృద్ధి సాధ్యం

### పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

### తెలంగాణ వ్యతిరేకి పవన్ కళ్యాణ్

### మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్,ఫిబ్రవరి5 (నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా

మిగతా 2 లో

## మేఘాలయ బొగ్గుగనిలో పేలుడు

### పదిమంది కూలీల దుర్మరణం

**షిల్లాంగ్,ఫిబ్రవరి5 (నేషనలిస్ట్ వాయిస్):**



మేఘాలయలో బొగ్గుగనిలో గురువారం భారీ ప్రమాదం జరిగింది. అందులో పేలుడు సంభవించడంతో 10 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారు. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన కథనాల ప్రకారం.. గనిలో బొగ్గు తవ్వకాలు చేపడుతోన్న సమయంలో ఈ పేలుడు జరిగింది. దాంతో కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో ఎక్కువమంది అస్సాంకు చెందినవారిగా తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి.

మిగతా 2 లో



### కరీంనగర్, వరంగల్‌లను జంట నగరాలుగా

# తీర్చిదిద్దుతాం




- కరీంనగర్‌కు రింగ్ రోడ్డు నిర్మిస్తాం
- గోదావరి పుష్కరాల్లో బాసర నుంచి భద్రాద్రి వరకు అభివృద్ధి
- రామడుగులోఅడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు
- కరీంనగర్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన

**కరీంనగర్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):**

కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు.2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం అని సిఎం అన్నారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతాం అన్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదని అంటూ.. పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషీ.. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం. వరంగల్, కరీంనగర్ జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తాం అని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులోఅడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రు. 5 కోట్లతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన- ప్రగతి బాట' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామని

2 లో



### వికసిత్ భారత్ లక్ష్యం దిశగా

## దేశం పరుగులు

➤రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ ➤ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది ➤9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం ➤ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు ➤ దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు ➤మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం ➤కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు ➤రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ

మిగతా 2 లో

### తులం బంగారం వచ్చినోళ్లు

## కాంగ్రెస్‌కు ఓటేయండి

### పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి...రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

### సిరిసిల్ల ప్రచారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి5 (నేషనలిస్ట్ వాయిస్):**



తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం

2 లో



### సంక్షేమ పథకాలు

## కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):**

సంక్షేమ పథకాలు అందించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండేళ్లలో అనేక కార్యక్రమాల ద్వారా దీనిని రుజువు చేశామని అన్నారు.

### అందుబాటులోకి

## భారత్ ట్యాక్సీ

### యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో





### కెసిఆర్ పై విషం కక్కుతున్న

## సిఎం రేవంత్

### బూతుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుస్తారు

### మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శ

**హైదరాబాద్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు.

మిగతా 2 లో



### పన్నెండేళ్లుగా తెలంగాణాలో

## బానిస ప్రభుత్వాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 5, నేషనలిస్ట్ వాయిస్**

- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి

తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా, అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో

# నేడు ఇబ్రహీంపట్నంకు మాజీ సీఎం జగన్

## వెస్ట్ బైపాస్ మీదుగా వెళ్లాలని పోలీసుల సూచన

## విజయవాడ నగరం మీదుగా వెళ్లడం కుదరదని వెల్లడి

## జగన్‌కు నగర పోలీస్ కమిషనర్ నోటీసులు జారీ



విజయవాడ,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం పర్యటనపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. ఉదయం వేళలో.. విజయవాడ నగరంలో భారీ ట్రాఫిక్ ఉంటుంది. ఈ నేపథ్యంలో దుర్గమ్మ వారిధి మీద నుంచి కాకుండా.. వెస్ట్ బైపాస్ మీదుగా ఇబ్రహీంపట్నం వెళ్లాలని వైఎస్ జగన్‌కు ఆ కమిషనర్ కార్యాలయం ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పార్టీ శ్రేణులు ఇబ్రహీంపట్నం చేరుకుని.. ఆందోళనకు దిగాయి. అనంతరం ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసంపై దాడికి యత్నించాయి. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర పదజాలంతో దూషించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా అంబటి రాంబాబుపై పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో బుధవారం గుంటూరులోని అంబటి రాంబాబు కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా భారీ కాన్వాయ్‌తో వైఎస్ జగన్ తాడేపల్లి నుంచి అంబటి రాంబాబు నివాసానికి చేరుకున్నారు. దాంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే ఇబ్రహీంపట్నం వెళ్లే క్రమంలో వైఎస్ జగన్ భారీ కాన్వాయ్‌తో వెళ్తే.. విజయవాడ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని నగర పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా వైఎస్ జగన్‌కు కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి వైఎస్ జగన్ ఇబ్రహీంపట్నం బయలుదేరతారు. కనకదుర్గమ్మ వారధి, ఆర్టీసీ బస్టాండ్, భవానీపురం, గొల్లపూడి, గుంటుపల్లి, తుమ్మలపాలెం మీదుగా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసానికి చేరుకుని.. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం వైఎస్ జగన్ మధ్యాహ్నం తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. ఈ మేరకు వైసీపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# మేడారంలో అత్యాచారం ఘటన అబద్ధం

## తేల్చి చెప్పిన జాతీయ మహిళా కమిషన్

ములుగు,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

మేడారం జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరగలేదని జాతీయ మహిళా కమిషన్ ఎంక్వయిరీ కమిటీ తేల్చి చెప్పింది. గురువారం మధ్యాహ్నం జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ ములుగుకు చేరుకుంది. అనంతరం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకరం, ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌తో కమిటీ సమావేశమైంది. ఆ తర్వాత గ్యాంగ్ రేప్‌పై విచారణ చేపట్టింది. అలాగే ఈ ఘటన జరిగిందంటూ ఆరోపిస్తున్న ప్రదేశాన్ని సైతం కమిటీ సభ్యులతోపాటు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ ఘటన జరగలేదని సదరు కమిటీ ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. దాంతో పోలీసుల నుంచి లిఖిత పూర్వక నివేదిక వచ్చాక.. జాతీయ మహిళా కమిషన్‌కు ఈ ఎంక్వయిరీ కమిటీ.. రిపోర్టును అందించనుంది. మేడారంలో జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు సమ్మక్క-సారలమ్మ జాతర జరిగింది. ఈ జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియాలో వార్త వైరల్ అయింది. మామిడితోటలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు యువకులు వాష్ రూమ్‌కు వెళ్లిన బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ప్రచారం జరిగింది. అనంతరం ఈ ఘటనకు కారణమైన యువకులు జంపన్నవాగు సమీపంలోని ఒక షాపులో దాక్కున్నారని.. వారిని పోలీసులు తీసుకువెళ్లినట్లు ఆ వార్త కథనంలో పేర్కొన్నారు.ఈ వార్తను ఇప్పటికే ములుగు ఎస్పీ రామ్‌నాథ్ సుధీర్ కేకర్ ఖండించారు. అలాంటి ఘటన ఏదీ చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. కమిషన్‌లోని సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ.. ములుగు వచ్చి వాస్తవ పరిస్థితులు పరిశీలించి.. కమిషన్‌కు నివేదిక అందజేయనుంది.

# మేఘాలయ బొగ్గుగనిలో పేలుడు

మొదటి పేజీ తరువాయి

అయితే పేలుడుకు గల కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. మేఘాలయలో ర్యాట్‌హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలను 2014లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధించింది. సమాంతరంగా సన్నని గుంతలు తవ్వుతూ బొగ్గును బయటకు తీసే పద్ధతినే ర్యాట్ హోల్ మైనింగ్‌గా వ్యవహరిస్తారు. ఇలా నేలలో ఇరుకైన గుంతలను తవ్వడాన్నే ర్యాట్ హోల్‌గా పేర్కొంటారు. సుమారు నాలుగు అడుగుల వెడల్పుతో మాత్రమే ఉంటుంది. కేవలం ఒక్క మనిషి మాత్రమే వెళ్లగలడు. కాగా.. ఎన్‌జీటీ నిషేధాన్ని నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో

# బానిస ప్రభుత్వాలు

మొదటి పేజీ తరువాయి

ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా, సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్‌ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్‌ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ తరపున గెలిచిన జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్య్రం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు. తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళు న్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందారు. 2014 తర్వాత ఎ÷-లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## తులం బంగారం వచ్చినోళ్లు

# కాంగ్రెస్‌కు ఓటేయండి

మొదటి పేజీ తరువాయి

అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి’ అని కేటీఆర్ తెలిపారు.

## అందుబాటులోకి

# భారత్ ట్యాక్సీ

మొదటి పేజీ తరువాయి

ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత ఢిల్లీ-రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందులో లాభాలు డ్రైవర్లకే వెళతాయని చెప్పారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కార్లు, త్రీవీలర్లు, టూవీలర్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో క్యాబ్ బుకింగ్ సేవల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. డ్రైవర్ల నుంచి ఆయా సంస్థలు కొంతమొత్తం కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. వారి శ్రమను ఆయా కంపెనీలు దోచుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద 2025 జూన్ 5న ’భారత్ ట్యాక్సీ’కి కేంద్రం రూపకల్పన చేసింది. జీరో కమిషన్, సర్జ్‌ప్రైసింగ్ లేని విధానం, డ్రైవర్లకు లాభాలు పంచిపెట్టడం దీని ముఖ్య ఉద్దేశం. ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల డ్రైవర్లు ఇందులో చేరగా.. లక్ష మంది యూజర్లు రిజిస్టర్ అయ్యారు. రోజుకు 10 వేల రైడ్లు జరిగాయి. సుమారు రూ.10 కోట్లను డ్రైవర్లకు లాభాలుగా అందినట్లు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పేర్కొంది. డ్రైవర్లకు ’సారథి’ పేరిట ఆరోగ్య, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ కూడా లభిస్తాయి.

## కెసిఆర్ పై విషం కక్కుతున్న

# సిఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన కుర్చీని కాపాడుకోవటానికి బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని చెప్పారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదన్నారు. పగ ప్రతీకారాలు తప్ప పాలన మీద దృష్టి లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు. రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చావో ప్రెస్ క్లబ్‌లో చర్చ పెడదామా? అంటూ సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్ విసిరారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చిన తర్వాత అయినా మారాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హరీశ్ రావు హితవు పలికారు. రేవంత్ రెడ్డి మారతారన్న నమ్మకం తనకు లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## సంక్షేమ పథకాలు

# కాంగ్రెస్‌తోనే సాధ్యం

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం సుజాతనగర్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రంగుల కండువాలు కప్పుకొని వచ్చి చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, వారికి ఏ అధికారం ఉందని ప్రజలకు పథకాలు అందిస్తారని విమర్శించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్‌లో ఇస్తామని, స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ సీతారాములు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లింగం పుష్పావతి, కోటి చింతలపూడి శ్రావణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తేనే

# అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి

మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది సున్నా అని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు

# అమలు నెరవేర్చిందా?

మొదటి పేజీ తరువాయి

హుజూరాబాద్ సూపర్ బజార్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం రూ.వందల కోట్లు తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని పరికరాలు తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించట్లేదు. గత పదేళ్ల నుంచి హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చిందా? ఈ ప్రభుత్వం హుజూరాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో భాజపాను గెలిపిస్తే ఇక్కడ మినీ స్టేడియం నిర్మిస్తాం. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని ట్యాక్సులు పెంచుతారు. మేం ఢిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్‌ను అభివృద్ధి చేయిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

## కరీంనగర్, వరంగల్‌లను

# జంట నగరాలుగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్ గడ్డపై నుంచి సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సర్వం కోల్పోయినా.. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారని అన్నారు. పదేళ్లు అంది వచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగించుకుని బీఆరెస్ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేం లేదు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చిమ్ముతున్నారు. పదేళ్లలో కనీసం పేదలకు డబుల్ బెడ్రూంలు కూడా ఇవ్వలేదు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నాం రైతులకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్.. అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. సన్నబియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచితసౌకర్యం అందించాం అన్నారు. పదేళ్లలో బీఆరెస్ ఏం చేసింది, పన్నెండేళ్లల్లోమోదీ ఏం చేశారో చర్చిద్దాం రండి? రెండేళ్లలో మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయ్ అని సిఎం అన్నారు. నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం.హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచాం. చొప్పదండిలో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నాం. రైతులకు 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశాం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం. కేవలం రైతుల కోసమే రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశాం.సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాం.వరి వేస్తే ఉరి అనిమీరంటే.. రైతులు పండించిన ప్రతీ గింజ మా ప్రభుత్వం కొంటుంది. వ్యవసాయం పండుగ చేసి చూపిస్తున్నాం.. ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వంలో కమిషన్లు తీసుకున్నారని మండిపడ్డారు.మా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం రెండేళ్లల్లో రూ. 9 వేల కోట్లు ఖర్చు చేశాం.రెండేళ్లలో రూ.27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపారంలో ప్రోత్సహిస్తున్నాం ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి పోయి కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడని ఎద్దేవా చేశారు.

# కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే

### ఆర్గానికి నెయ్యి పేరుతో బురిడీ కొట్టించారు

### తిరుమల కల్తీపై మరోమారు మంత్రి పయ్యావుల విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి5(నేషనలిస్ట్ వాయిస్:

శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్‌ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరాయ్ దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్లు కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# రీల్స్ మోజులో బైక్ విన్యాసాలు

### అదుపుతప్పి పడడంతో యువకుడు మృతి

కడప,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

రీల్స్ మోజులో పడి యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన కడపలో చోటు చేసుకుంది. కడపకు చెందిన ముబారక్ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. గతరాత్రి అతడు తన స్నేహితుడితో ద్విచక్ర వాహనంపై రీల్స్ చేస్తూ దాదాపు మూడు కిలోమీటర్లు వెళ్లాడు. ద్విచక్ర వాహనాన్ని పైకి లేపుతూ విన్యాసాలు చేశారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత వాహనం అదుపు తప్పడంతో ఇద్దరూ కిందపడ్డారు. ఈ ఘటనలో ముబారక్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కడప నగరంలో రీల్స్ మోజులో పడి చాలామంది బైక్‌లపై స్టంట్స్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. బైక్‌లపై విన్యాసాలు చేస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నవారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్‌కు కంచుకోట అనంత: షర్మిల

అనంతపురం,ఫిబ్రవరి5(నేషనలిస్ట్ వాయిస్:

కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో షర్మిలను ఘనంగా సన్మానించారు. తన యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు శ్రీసిటీ ఉద్యోగుల మృతి

సూళ్లూరుపేట,ఫిబ్రవరి5(నేషనలిస్ట్ వాయిస్:

సూళ్లూరుపేట హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ శ్రీసిటీ ఉద్యోగులు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు శ్రీసిటీ ప్రైమరీ ఎలక్ట్రికల్ పరిశ్రమలో పనిచేసే తమిళనాడుకు చెందిన రాజశేఖర్ (33), సూళ్లూరుపేట గాండ్లవీధికి చెందిన గోపిశెట్టి శ్రావణి (31) విధి నిర్వహణ ముగించుకుని మోటారు సైకిల్‌పై వస్తుండగా హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై సూళ్లూరుపేటకు వచ్చేందుకు తిరుగుతుండగా అదేవైపు వస్తున్న కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వివాహిత శ్రావణి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలపాలై ప్రాణపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రాజశేఖర్‌ను హైవే మొబైల్ వాహనం ద్వారా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తమిళనాడు ఆరణి ధర్మారంకు చెందిన రాజశేఖర్ సూళ్లూరుపేటలోనే అద్దె ఇంట్లో ఉంటూ రోజూ శ్రీసిటీకి వెళ్లేవాడు. సూళ్లూరుపేటకు చెందిన శ్రావణి కూడా అదే పరిశ్రమలో పనిచేస్తుంది. మంగళవారం నైట్ షిఫ్ట్ కావడంతో డ్యూటీకి వెళ్లింది.డ్యూటీ ముగించుకుని రాజశేఖర్‌తో కలిసి మోటారు సైకిల్‌పై వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. మరో 3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనగా ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. శ్రావణికి భర్త, ఇద్దరూ ఆడ పిల్లలు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# క్యాన్సర్‌తో పోరాడి ఓడిన నటి

విజయనగరం,ఫిబ్రవరి5 (నేషనలిస్ట్ వాయిస్):



తెలుగు సీనియర్ నటి వాసవి అలియాస్ పద్మ అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె తన స్వస్థలమైన విజయనగరంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తను నటి కరాటే కళ్యాణి సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. ఆమె మరణవార్తతో సినీ వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కరాటే కళ్యాణి తన ఫేస్‌బుక్ పోస్టులో పద్మతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. 'నిన్ను కాపాడాలని ఎంతో ప్రయత్నించాను. కానీ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయావు. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి' అంటూ ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు అనంతరం పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వాసవికి సోషల్ మీడియా ద్వారా సంతాపం తెలుపుతున్నారు. 1978లో విజయనగరంలో జన్మించిన వాసవి, జయ వాహిని పేరుతో టెలివిజన్, సినీ రంగాల్లో మంచి గుర్తింపు సంపాదించారు. చిన్న చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె అనేక తెలుగు, తమిళ చిత్రాల్లో నటించారు. సినిమాలతో పాటు సీరియల్స్ ద్వారా ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ముఖ్యంగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో ఆమె నటన ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. 2019లో విడుదలైన 'రఘుపతి వెంకయ్య నాయుడు' చిత్రంలో వీకే నరేష్ సరసన నటించిన ఆమె, చివరిసారిగా 'బహిర్భూమి' సినిమాలో కనిపించారు. గత కొన్ని సంవత్సరాలుగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న వాసవి ఆరోగ్య కారణాల వల్ల నటనకు దూరమయ్యారు. ఆమె పరిస్థితి విషమించడంతో వైద్యులు ఇంటికి తీసుకెళ్లాలని సూచించగా, కుటుంబ సభ్యులు విజయనగరానికి తరలించారు. అక్కడే ఆమె చివరి శ్వాస విడిచారు. తెరపై అనేక పాత్రలతో అలరించిన ఈ నటి ఇక లేరనే వార్త అభిమానులను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేస్తోంది. ఆమె మృతికి పలువురు నివాళులు అర్పిస్తున్నారు.

# రాజకీయ కక్షతో క్రిమినల్ కేసులు కేసులు కొట్టేయాలంటూ హైకోర్టులో అంబటి పిటిషన్

అమరావతి,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అంబటి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది. ÷రాజకీయ కక్షసాధింపులో భాగంగా తనపై ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసులు నమోదు చేశారని రాంబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసుల్లో ట్రయల్ కోర్టు తనకు రిమాండ్ విధించడాన్ని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనపై ఉన్న కేసులను కొట్టివేసి, ఊరట కల్పించాలని కోరారు.

# దడ పుట్టిస్తున్న పులి సంచారం

### ఆవదూడలపై దాడిలో మూడు మృతి

### పులిని బందించేందుకు మాటువేసిన అధికారులు

రాజమండ్రి,ఫిబ్రవరి5 (నేషనలిస్ట్ వాయిస్):

రాజమండ్రి సమీప గ్రామాల్లో పెద్దపులి హడలెత్తిస్తోంది. రోజుకో ప్రాంతం తిరుగుతూ స్థానికులను వణికిస్తోంది. తాజాగా.. రాజనగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామంలో తెల్లవారు జామున పెద్ద పులి ఆవుపై దాడి చేసి చంపేసింది. ఈ ఘటనతో గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పంతం సత్యనారాయణ అనే రైతుకు చెందిన ఆవుపై గురువారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసింది. ఈ పులి.. నామవరం అక్కమ్మతల్లి కొండప్రాంతం నుంచి దిశ మార్చుకుని పుణ్యక్షేత్రం వైపు వచ్చింది. బుధవారం రాత్రి నామవరం వద్ద బైక్‌పై వెళ్తున్న వారికి కనిపించి, ఆ తర్వాత ఆయిల్ పామ్ తోటల్లోకి వెళ్లినట్లు అధికారులు తెలిపారు. తాజాగా ఆవుదూడలపై పెద్దపులి దాడి చేసి చంపేసింది. ఈ ఘటనలో ఒక ఆవుతో పాటు మూడు ఆవు దూడలూ మృతిచెందాయి. జీ.ఎర్రంపాలెంలో ఆవు దూడలు మృతిచెందిన ప్రాంతం వద్ద పులి ఆచూకీ కోసం అటవీశాఖ అధికారులు గాలిస్తున్నారు. పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అటవీ సిబ్బంది సహా మత్తు వైద్యులు, పోలీసులు చేరుకున్నారు. ప్రత్యేక బృందం పులికి మత్తుమందు ఇచ్చేందుకు గన్‌లు సిద్ధం చేసుకున్నారు. రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రం గ్రామంలో పెద్ద పులి సంచారం భయందోళనలు సృష్టిస్తోంది. ఇప్పటికే పెద్ద పులిని బంధించేందుకు ఢిల్లీలోని నేషనల్ టైగర్ అథారిటీతో సహా ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అటవీశాఖ అధికారులు అనుమతులు తీసుకున్నారు. పులిని బంధించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పెద్ద పులి సంచారం నేపథ్యంలో గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సూచించారు. ప్రజలు రాత్రి బయటకు రాకూడదని అటవీశాఖ అధికారులు సూచించారు. పొలాలకు వెళ్లే సమయంలో ఒంటరిగా వెళ్లవద్దని తెలిపారు. పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖకు సమాచారం అందించాలని సూచించారు. అటవీశాఖ, స్థానిక పోలీసులు గస్తీ పెంచుతూ,

# భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

### వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు

### ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ

### సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు

### మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం

అమరావతి,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందు కెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ది కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వ నాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం.



2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్‌ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఇంతకూ కూటమి నేతలు ఏం చెప్ప దల్చుకున్నారు

### కేశవ్‌కు ఆర్థిక శాఖపైనే అవగాహన లేదు-తక్కువ ధరలకు కొంటే కల్తీ జరిగినట్లా-ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి పేర్ని నాని

అమరావతి,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

కూటమి ప్రభుత్వం ముసుగులో నారా చంద్రబాబు ప్రభుత్వం ఉందని.. ఇంతకీ చంద్రబాబు, పవన్, మాధవ్, కేశవ్ ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు.. లడ్డూ వివాదంపై తాజాగా మాజీ మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. కేశవ్ తన ఆర్థిక శాఖ గురించి, ప్రభుత్వ అప్పుల గురించి పట్టదు. ఆ శాఖను ఆయన నడుపుతారా.. చంద్రబాబు నడుపుతారా తెలియదన్నారు.. కెమికల్స్ కలిపి ఆవు నెయ్యి కలిపారని చెప్పిన కేశవ్.. తక్కువ ధరలకు నెయ్యి కొన్నారు కాబట్టి అది కల్తీ నెయ్యి అంటున్నారన్నారు.. వారి ప్రభుత్వంలోనే హర్ష్ డెయిరీని ఇన్స్పెక్షన్ చేసి అన్నీ సంతృప్తికరంగా ఉన్నాయని అప్రూవ్ చేశారని ఆరోపించారు. అక్టోబర్ 2018 మాకేం సంబంధం.. ఫిబ్రవరి 2019 మాకేం సంబంధం అన్నారన్నారు.. మరి మే 2019 లో కేబినెట్ ఎలా పెట్టారు? అని ప్రశ్నించారు. మీ ఆపద్ధర్మ ప్రభుత్వంలో చాలా నిర్ణయాలు కూడా తీసుకున్నారు.. హర్ష్ ఫ్రెష్ డెయిరీ నుంచి 291 రూపాయలకు టీడీపీ కొనుగోలు చేసింది.. మరి ఇది భోలే బాబా డెయిరీ నే కదా? అని నిలదీశారు. 319, 329 తప్పన్నారు.. తాము రావటానికి రెండు నెలల ముందు 291కి వాళ్ళు ఎలా కొనుగోలు చేశారని చెప్పారు.. 2014- 19 మధ్య హర్ష్ ఫ్రెష్ డెయిరీ నుంచి కొన్నారు.. మీ ప్రభుత్వం సమయంలో మీ సొంత సంస్థ హెరిటేజ్ రేట్లు ఎలా ఉన్నాయో చెప్పే ధైర్యం మీకు ఉందా? అని మాజీ మంత్రి పేర్ని నాని నిలదీశారు. 'హెరిటేజ్ కంపెనీలో ప్రతీ ఆరు నెలలకు రేటు ఎలా ఉందో చెప్పండి.. ఎవరు అపచారం చేశారో.. ఎవరు హిందువో.. ఎవరు ఏంటో అర్థం అవుతుంది.. పవన్ ఉచ్ఛం.. నీచం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.. పవన్ కళ్యాణ్ ఎన్ని మతాలు మారారు.. తమ్ముడు కోటింగ్ ఇచ్చిన తర్వాత ఒక అన్నయ్య మాట్లాడారు.. సనాతన హిందువు అని చెప్పుకునే పవన్, నాగబాబుకు దేవుడంటే భయం లేదు.. భక్తి లేదు. జగన్ మీరు మా మతం జోలికి రావొద్దు అంటూ దిగజారి మాట్లాడారు.. మీ ప్రభుత్వం హాయంలో పెంటపాడులో తగలబడ్డ రథం ముద్దాయిని ఇప్పటి వరకు పట్టుకున్నారా? 250 ఆలయాలు ధ్వంసం చేశారని చంద్రబాబు మాట్లాడారు.. మీ హయంలో విజయవాడలో ఎన్ని ఆలయాలు ధ్వంసం చేశారు.. ఎంత నీచంగా ఆలయాలు, గర్భ గుడుల్లో విగ్రహాలు కూడా కూల్చివేశారు.. మీరు కూలదోసిన ప్రతీ ఆలయాన్ని పునః ప్రతిష్ట జేసింది జగన్ కాదా? పవన్ కళ్యాణ్ అయోధ్యకు యానిమల్ ఫ్యాట్‌తో తయారు చేసిన లక్ష లడ్డూలు సప్లై చేశారు.. దేశం మొత్తం తినిపించారు అని నీచంగా మాట్లాడారు.. పాలకమండలి సభ్యులు మహారాష్ట్రకు చెందిన సౌరభ్ గోరా, మైహోమ్స్ రామేశ్వరరావులు నెయ్యి వారే ఇచ్చి లడ్డూలు తయారు చేయించారు.. బూట్లు వేసుకుని దేవుడికి కొబ్బరి కాయలు కొట్టి, పూజలు చేసే చంద్రబాబు.. తల్లిదండ్రులు చనిపోతే జుట్టు కూడా ఇవ్వనివాడు హిందూ ధర్మాన్ని గౌరవించేవారు.. జగన్‌ను ప్రజల ద్వారా గెలవలేక నిందించటమే పనిగా పెట్టుకున్నారు.. రాజధానికి భూములు ఇచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెడుతుంది ఎవరు.. రాజకీయాల్లో పతనానికి పరాకాష్టలా ఇవాళ చంద్రబాబు, పవన్ మాట్లాడిన మాటలు..' అని పేర్ని నాని వ్యాఖ్యానించారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

## ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

ఖమ్మం,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

సంక్షేమ పథకాలు అందించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండేళ్లలో అనేక కార్యక్రమాల ద్వారా దీనిని రుజువు చేశామని అన్నారు. ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం సుజాతనగర్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రంగుల కండువాలు కప్పుకొని వచ్చి చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, వారికి ఏ అధికారం ఉందని ప్రజలకు పథకాలు అందిస్తారని విమర్శించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్‌లో ఇస్తామని, స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ సీతారాములు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లింగం పుష్పావతి, కోటి చింతలపూడి శ్రావణి పాల్గొన్నారు.



# పేదల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

## ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

పేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారిని దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలు, పతకాలు అమలు చేశామని అన్నారు. సిఎం రేవంత్ పేదల పక్షపాతి అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోని 16, 18తో పాటు పలు వార్డుల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గ్యాస్, సిలిండర్లు, తదితర పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ కౌన్సిలర్లను గెలిపించుకుంటే అత్యధికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి ఓటర్లను కోరారు. మంత్రి వెంట ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు ఉన్నారు.



# మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం

హనుమకొండ,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

ఇటీవల ముగిసిన మేడారం మహా జాతర హుండీల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం హనుమకొండలోని తితిదే కల్యాణ మండపంలో మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయ కొట్టి ఈ లెక్కింపును ప్రారంభించారు. ఈసారి మేడారంలో 788 హుండీలను అధికారులు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి తమ కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. హుండీల లెక్కింపునకు 10 రోజుల సమయం పట్టే అవకాశముంది. గతసారి రూ.13కోట్ల ఆదాయం వచ్చినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# మేడారంలో అత్యాచారం ఘటన అబద్ధం

## తేల్చి చెప్పిన జాతీయ మహిళా కమిషన్

ములుగు,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

మేడారం జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరగలేదని జాతీయ మహిళా కమిషన్ ఎంక్వయిరీ కమిటీ తేల్చి చెప్పింది. గురువారం మధ్యాహ్నం జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ ములుగుకు చేరుకుంది. అనంతరం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకరం, ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌తో కమిటీ సమావేశమైంది. ఆ తర్వాత గ్యాంగ్ రేప్‌పై విచారణ చేపట్టింది. అలాగే ఈ ఘటన జరిగిందంటూ ఆరోపిస్తున్న ప్రదేశాన్ని సైతం కమిటీ సభ్యులతోపాటు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ ఘటన జరగలేదని సదరు కమిటీ ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. దాంతో పోలీసుల నుంచి లిఖిత పూర్వక నివేదిక వచ్చాక.. జాతీయ మహిళా కమిషన్‌కు ఈ ఎంక్వయిరీ కమిటీ.. రిపోర్టును అందించనుంది. మేడారంలో జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు సమ్మక్క-సారలమ్మ జాతర జరిగింది. ఈ జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియాలో వార్త వైరల్ అయింది. మామిడితోటలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు యువకులు వాష్ రూమ్‌కు వెళ్లిన బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ప్రచారం జరిగింది. అనంతరం ఈ ఘటనకు కారణమైన యువకులు జంపన్నవాగు సమీపంలోని ఒక షాపులో దాక్కున్నారని.. వారిని పోలీసులు తీసుకువెళ్లినట్లు ఆ వార్త కథనంలో పేర్కొన్నారు.ఈ వార్తను ఇప్పటికే ములుగు ఎస్పీ రామ్‌నాథ్ సుధీర్ కేకర్ ఖండించారు. అలాంటి ఘటన ఏదీ చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. కమిషన్‌లోని సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ.. ములుగు వచ్చి వాస్తవ పరిస్థితులు పరిశీలించి.. కమిషన్‌కు నివేదిక అందజేయనుంది.

# కెసిఆర్‌పై విషం కక్కుతున్న సిఎం రేవంత్

## బూతుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుస్తారు-మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శ

హైదరాబాద్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్య మంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన కుర్చీని కాపాడుకోవటానికి బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని చెప్పారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదన్నారు. పగ ప్రతీకారాలు తప్ప పాలన మీద దృష్టి లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు. రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చావో ప్రెస్ క్లబ్‌లో చర్చ పెడదామా? అంటూ సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్ విసిరారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చిన తర్వాత అయినా మారాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హరీశ్ రావు హితవు పలికారు. రేవంత్ రెడ్డి మారతారన్న నమ్మకం తనకు లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ

## ఎపిలో వచ్చే ఫిబ్రవరి 9నుంచి 28 వరకూ గణన

## రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

గత జనాభా లెక్కల సేకరణ 2011లో జరిగిందని తదుపరి జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది ఫిబ్రవరి 9నుంచి 28 వరకూ జరగనుందని రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ తెలిపారు.రానున్న జనాభా లెక్కల సేకరణ పక్రియ రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్‌ఎల్‌ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు జనాభా లెక్కల సేకరణ-2027పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ దేశంలో జనాభా లెక్కల సేకరణ నేపధ్యాన్ని వివరిస్తూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యానంతరం నిర్వహించే 8వ జనాభా లెక్కల సేకరణ ఉంటుందని తెలిపారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణ ప్రత్యేకతల గురించి వివరిస్తూ పోర్టల్స్, యాప్స్ ద్వారా నిర్వహించే డిజిటల్ సెన్సస్ అని డిజిటల్ సెన్సస్ అనగా డేటా సేకరణ, నిర్వహణ, మానిటరింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే సెల్ఫ్ ఎన్యుమరేషన్, కుల గణన, జియో రిఫరెన్సు మ్యాపులు, కృత్రిమ మేధను ఉపయోగించి వేగవంతంగా డేటా డెస్సిమినేషన్ వంటి చర్యలు తీసుకుంటారని వివరించారు. డిజిటల్ సెన్సస్ కు సంబంధించి మొబైల్ యాప్స్, వెబ్ పోర్టళ్ళను 16 ప్రాంతీయ భాషల్లో రూపొందించడం జరుగుతోందని వివరించారు. అనంతరం జనాభా లెక్కల సేకరణ-2027 టైం లైన్ గురించి ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం గత జూన్ 16న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. ఈనెలలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారుల సమావేశం, ఫిబ్రవరి-ఏప్రిల్ మాసాల మధ్య మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డు ట్రైనర్లు, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈఏడాది ఎప్రిల్ నుంచి సెప్టెంబరు మాసాల మధ్య హౌస్ లిస్టింగ్ కు సంబంధించిన ఫీల్డు వర్కు నిర్వహించ బడుతుందని దానికి 15 రోజుల ముందు సెల్ప్ ఎన్యుమరేషన్ కు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ చెప్పారు. 'నవంబరు-డిశంబరు మాసాల్లో జనాభా లెక్కల సేకరణకు అవసరమైన మెటీరియల్ ప్రచురణ జిల్లాలకు పంపిణీ పక్రియ కొనసాగనుంది. డిసెంబరు నెలలో సెన్సస్ అధికారులకు శిక్షణా కార్యక్రమం ఉంటుందని వివరించారు. అదే విధంగా డిసెంబరు నుంచి వచ్చే ఏడాది జనవరి మాసాల మధ్య మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డు ట్రైనర్లు, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్ల నియమాక పక్రియ జరుగుతుందన్నారు. డిసెంబరులో స్పెషల్ చార్జి అధికారుల నియామకం వారికి శిక్షణా కార్యక్రమం ఉంటుందని వివరించారు. అనంతరం రాష్ట్ర స్థాయి కోఆర్డినేషన్ కమిటీకి సంబంధించిన శాఖలు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ వివరించారు.

# నేడు ఇబ్రహీంపట్నంకు మాజీ సిఎం జగన్

## వెస్ట్ బైపాస్ మీదుగా వెళ్లాలని పోలీసుల సూచన

## విజయవాడ నగరం మీదుగా వెళ్లడం కుదరదని వెల్లడి

## జగన్‌కు నగర పోలీస్ కమిషనర్ నోటీసులు జారీ

విజయవాడ,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం పర్యటనపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. ఉదయం వేళలో.. విజయవాడ నగరంలో భారీ ట్రాఫిక్ ఉంటుంది. ఈ నేపథ్యంలో దుర్గమ్మ వారిధి మీద నుంచి కాకుండా.. వెస్ట్ బైపాస్ మీదగా ఇబ్రహీంపట్నం వెళ్లాలని వైఎస్ జగన్‌కు ఆ కమిషనర్ కార్యాలయం ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పార్టీ శ్రేణులు ఇబ్రహీంపట్నం చేరుకుని.. ఆందోళనకు దిగాయి. అనంతరం ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసంపై దాడికి యత్నించాయి. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర పదజాలంతో దూషించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా అంబటి రాంబాబుపై పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో బుధవారం గుంటూరులోని అంబటి రాంబాబు కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా భారీ కాన్వాయ్‌తో వైఎస్ జగన్ తాడేపల్లి నుంచి అంబటి రాంబాబు నివాసానికి చేరుకున్నారు. దాంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే ఇబ్రహీంపట్నం వెళ్లే క్రమంలో వైఎస్ జగన్ భారీ కాన్వాయ్‌తో వెళ్లితే.. విజయవాడ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని నగర పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా వైఎస్ జగన్‌కు కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి వైఎస్ జగన్ ఇబ్రహీంపట్నం బయలుదేరతారు. కనకదుర్గమ్మ వారధి, ఆర్టీసీ బస్టాండ్, భవానీపురం, గొల్లపూడి, గుంటుపల్లి, తుమ్మలపాలెం మీదుగా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసానికి చేరుకుని.. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం వైఎస్ జగన్ మధ్యాహ్నం తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. ఈ మేరకు వైసీపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# శ్రీవారికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా

## జగన్‌ను దెబ్బతీయడమే బాబు లక్ష్యం

## అందుకే వ్యవస్థలను వాడుకున్నారు

## ఇప్పడేమో శ్రీవారిని వాడుకుంటున్నారు

## టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

తిరుపతి,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):



వైసీపీ, మాజీ సీఎం జగన్‌ను నాశనం చేయాలని సీఎం చంద్రబాబు అనేక కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దానికోసం ఇప్పటి దాక వ్యవస్థలను వాడుకున్నారు.. ఇప్పుడు వేంకటేశ్వర స్వామిని వాడుకుంటున్నారని విమర్శించారు. దొరికిపోయిన దొంగలు అనేలా చంద్రబాబు, పవన్, బీజేపీ నేత మాధవ్ ప్రెస్ మీట్ ఉందన్నారు. తప్పులు చేసినందుకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని జగన్ డిమాండ్ చేస్తే.. ఉలిక్కిపడి చంద్రబాబు ఈరోజు ముగ్గురు నేతలను తీసుకుని వచ్చారన్నారు. అవసరం అయితే గొడ్డు మాసం తింటాను అని పవన్ కళ్యాణ్ చాలాసార్లు చెప్పారని ఆరోపించారు. చంద్రబాబుకు అమ్ముడుపోయి పవన్ కళ్యాణ్ ఇలా మాట్లాడారన్నారు. స్వామికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా?.. ఇంకా ఎవరు లేరా? అని ప్రశ్నించారు చంద్రబాబు హయాంలోనే వేలాది ఆలయాలు కూల్చివేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో మద్యం అమ్మారని.. బిర్యానీ తిన్నారన్నారు. తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఇలా ఎన్నో దారుణాలు జరిగాయని విమర్శించారు.. మంచి పనులే చేస్తే అలిపిరి దగ్గరే చంద్రబాబుపై బాంబు దాడి ఎందుకు జరిగింది? సిట్ రిపోర్టులో ఏముంది...జబ్బు పడినా అవులు, అనారోగ్యంతో ఉన్న ఆవుల వల్ల కూడా అలా జరుగుతుందని రిపోర్టులో ఉంది.సిట్ ఇచ్చిన చార్జ్ షీట్ గురించి ఇప్పటి వరకు మాట్లాడటం లేదు.. రిటన్ చేసినా నాలుగు ట్యాంకులను మళ్ళీ తిరుమల పంపించింది కూటమి ప్రభుత్వం. కొరియా నుంచి వచ్చిన కెమికల్స్ తెచ్చారంటూ కొత్త రాగం పాడుతున్నారు. సిట్ ఇచ్చిన రిపోర్టులో ఎక్కడ అనిమల్ ఫ్యాక్ట్ లేదని చెప్పారు. తన భాగస్వామ్య పార్టీలతో జగన్ పై కుట్రకు చేస్తున్నారు.. దీని వెనుక కుట్ర ఉంది అంటూ అబద్దాలు చెబుతున్నారు . ఏకసభ్య కమిషన్ వేసి మమ్మల్ని నేరస్థులుగా చేయాలనే ప్రయత్నం తప్ప ఎమిలేదు. అయోధ్యకు కూడా కల్తీ నెయ్యితో తయారు చేసినా లడ్డూలు పంపారని పవన్ కల్యాణ్ అబద్దాలు చెబుతున్నారు. చెప్పిన అబద్దాన్నే పదేపదే పవన్ కల్యాణ్ చెబుతున్నారు.. నిబంధనలు సడలించడం ద్వారా ఒక కొత్త కంపెనీ అయినా వచ్చిందా? దానికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. ప్రీమియర్ డైరీ ద్వారా చంద్రబాబు హాయంలో రూ. 271కి నెయ్యి సరపరా చేశారు. ఇది పవన్ కల్యాణ్ తెలుసుకోవాలి.. గత ఐదేళ్ళ భక్తుల రద్దీ తగ్గిందని విచారణ చేయించి నిరూపించే దమ్ము చంద్రబాబుకు ఉందా? అని భూమన వ్యాఖ్యానించారు.


# ప్రతి ఎకరాకు నీరందేలా చూడాలి

## నీటి సంరక్షణ మన అందరి బాధ్యత

## సమర్థంగా నీటిని వినియోగిస్తే కరువు రాదు

## సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):



ప్రతి ఎకరాకు నీరిచ్చేలా నీటి సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నీటి భద్రత అందరికీ కావాలి.. కానీ, సంరక్షణను చాలా మంది పట్టించుకోవటం లేదన్నారు. రాష్ట్రంలోని 40 జీవనదుల నీటిని సమర్థంగా నియోగించుకుంటే కరవు అనేదే ఉండదని చెప్పారు. అమరావతిలో జరిగిన నీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో సీఎం మాట్లాడారు. పరుగెత్తే నీటిని నిలపండి, నడిచే నీటిని జలాశయంగా మార్చండి.. భూగర్భ జలాశయంలో నీటి నిల్వ పెరిగేలా చూడాలని తెలిపారు. రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను రైతు సానుకూలప్రదేశ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. సాగునీటి సంఘాలకే నామినేషన్ కింద పనులు ఇస్తున్నందున.. ప్రతీ ఎకరాకూ నీరిచ్చేలా పనిచేయాలని సూచించారు. నీటి సంఘాల పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో చేసిన పనులకు కూడా చెల్లింపులు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. నీటి పన్నులు కూడా వసూలు చేసుకుని సమర్థంగా కాలువల నిర్వహణ చేసుకోవచ్చని వెల్లడించారు. 6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించామని గుర్తు చేశారు. సరైన సమయానికే రబీ, ఖరీఫ్ సాగు కోసం నీరు ఇచ్చేలా ప్రణాళిక చేద్దామని పిలుపునిచ్చారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు. తద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. రైతులు ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నీటి వినియోగదారుల సంఘాలు కూడా వివిధ బాధ్యతలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంచే బాధ్యతతో పాటు కాలువలు, ప్రాజెక్టుల ద్వారా నీటి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఘనత చాటుదాం

## మళ్లీ బిఆర్ఎస్‌నే గెలిపిద్దాం

## మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు పిలుపు



సిద్దిపేట,ఫిబ్రవరి5(నేషనలిస్ట్ వాయిస్:

కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రదాత అని గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని ఆ పార్టీ నేత, సిద్దిపేట ఎ÷-మెల్యే హరీష్‌రావు అన్నారు. చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే..? ఇప్పుడు ఎట్లుందన్నది ఆలోచించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో హరీష్‌రావు పర్యటించారు. అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే..? ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా..? కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు. 'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ బిడ్డల కోసం గురుకులాలు స్థాపించి చదువుల విప్లవం తెచ్చింది కేసీఆర్. ఒకప్పుడు గజ్వేల్‌లో మూడు రోజులకోసారి నీళ్లు వచ్చే పరిస్థితి పోయి.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించారు. బిందెలు పట్టే కష్టం లేకుండా చేసి, మహిళల కష్టాలు తీర్చింది కేసీఆర్. రైతుబంధు ఎందుకు వేయలేదు అంటే ఎలక్షన్ అయ్యాక ఇస్తా అంటున్నాడు రేవంత్. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఆపలేదు. ఇంటింటికీ బియ్యం, మందులు పంపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఇప్పటికీ రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండు. ఇది మూడోది. ఎగ్గొట్టిన రెండు, ఇప్పుడు రావాల్సిన ఒకటి కలిపి మూడు రైతుబంధులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాం. కావాలంటే మాకు అభ్యంతరం లేదని ఎలక్షన్ కమిషన్‌కు మేమే లేఖ ఇస్తాం. 11వ తేదీలోగా రైతుబంధు వేయకపోతే రైతులు నిన్ను చీల్చి చెండాడుతారు' అని హరీష్‌రావు హెచ్చరించారు. 'త్యాగాలతో, ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు మాట్లాడే బూతుల పిత. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. పెన్షన్ అడిగితే లాగుల తొండలు వదులుతా, హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చానని చెప్పుకునే రేవంత్ రెడ్డి బుద్ధి.. కుక్క తోక వంకర అన్నట్టే ఉంది. గతంలో రూ. 400 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సగం కాలం గడిచినా ఒక్క రూపాయి పెంచలేదు. ఇప్పటివరకు ఒక్కో అవ్వతాతకు రూ.52,000 ప్రభుత్వం బాకీ పడింది' అని చెప్పారు. 'మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నాడు. ఎవరికైనా వచ్చిందా..? ఫ్రీ బస్సు అని మగోళ్లకు డబుల్ టికెట్ కొట్టి, ఆడవాళ్లకు తిప్పలు పెట్టారు. పువ్వు గుర్తు వాళ్ళు ఎన్నడైనా ఒక్క రూపాయి పని చేశారా..? అక్షింతలు పంచడం తప్ప ఏమైనా చేశారా..? యాదాద్రి నరసింహ స్వామి గుడి కట్టింది కేసీఆర్. గజ్వేల్ వెంకటేశ్వర స్వామి గుడి, రామాలయం, శివాలయం అద్భుతంగా కట్టించింది కేసీఆర్. పనిచేసే వాళ్లకు ఓటేద్దామా..? అక్షింతలు వేసే వాళ్లకు ఓటేద్దామా..? కేసీఆర్ ముస్లిం మైనార్టీ పిల్లల చదువు కోసం ఆలోచించి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. షాదీ ముబారక్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక మైనార్టీల కోసం ఒక్క రూపాయి పనిచేశారా..? ఎరువు బస్తాలు ఇచ్చే తెలివి లేదు. చేతగాని దద్దమ్మ రేవంత్ రెడ్డి' అని హరీష్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డీ నువ్వు కేసీఆర్‌ని తిడతావా..? నీ మొఖానికి పండిన వడ్లు కొనే తెలివిలేదు. దళితబంధు బంద్ పెట్టి రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నావు. మన తెలంగాణను కాపాడు కోవాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలి. ఇప్పుడు గెలిచిన కౌన్సిలర్లు ఐదేళ్లు ఉంటారు. రెండేళ్లలో వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే. ప్రజ్ఞాపూర్ గౌరవం నిలబడాలంటే బీఆర్ఎస్ గెలవాలి' అని చెప్పారు. వంటేరు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో ఉంటే కాంగ్రెస్‌కు ప్రచారమేంటి?

### ఎమ్మెల్యేబండ్ల తీరుపై బిఆర్ఎస్ శ్రేణుల విమర్శలు

గద్వాల,ఫిబ్రవరి5(నేషనలిస్ట్ వాయిస్:

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బరితెగించారు. బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ వేస్తే.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ ఫిరాయించలేదని చెప్పుకున్న కృష్ణమోహన్‌రెడ్డి.. ఇప్పుడు కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నాడని స్థానిక బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను కొట్టేయడంతో గద్వాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రచారాన్ని భుజానికి ఎత్తుకుని తిరుగుతున్నారు.ఇవాళ మున్సిపాలిటీలో తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను ఓటర్లకు పంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటేయమని ఓటర్లను అడుగుతున్నారు. నిన్న మొన్నటి వరకు అంటి ముట్టనట్లు ఉన్న బండ్ల ఇవాళ బరితెగించి హస్తం గుర్తు ఉన్న కరపత్రాలను బహిరంగంగా పంచడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఫిరాయింపు ఎమ్మెల్యేపై బండ్లపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్

హైదరాబాద్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య తెలిపారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు విజిబుల్ పోలీసింగ్, శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడానికి ఎ÷-లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## బీజాపూర్ జిల్లా ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ మృతి

రాయపూర్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

ఛత్తీస్‌ఘడ్ బీజాపూర్ జిల్లా తర్రెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ ప్లటూన్-30 కమాండర్ ఉదమ్ సింగ్ మృతి చెందినట్లు ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు.బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం నుంచి భద్రత బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. డీఆర్‌జీ (డిస్టిక్ రిజర్వ్ గార్డు) సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. పెద్దగెల్లూరు అడవిలో మావోయిస్టులు ఉన్నారని విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో బలగాలు ఆ ప్రాంతంలో ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాలకు మధ్య కాల్పులు జరిగాయి. అయితే ఘటనాస్థలి నుంచి ఆటోమేటిక్ ఏకే-47 రైఫిల్‌తో పాటు పలు ఆయుధసామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## గాంధీనగర్ విమెన్స్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం

### సకాలంలో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

### ఉదయం అంతా బయటకు వెళ్లడంతో తప్పిన ప్రాణాపాయం

హైదరాబాద్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్ ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తులో ్గ÷ర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్‌ను దొరకబట్టిన పోలీసులు

### పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ

హైదరాబాద్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న మహిళ జగద్గిరిగుట్ట పరిధిలోని గాంధీ హైట్స్ వద్ద స్కూటీపై ప్రయాణిస్తున్న సమయంలో ఆమె తన హ్యాండ్ బ్యాగును పోగొట్టుకున్నారు. బ్యాగులో మొబైల్ ఫోన్ ఉండడంతో ఎవరైనా యూపీఐ ద్వారా అకౌంట్‌లోని నగదు విత్ డ్రా చేస్తారేమో అని ఆందోళన చెందారు. ఇదే విషయమై ఆమె జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట క్రైమ్ విభాగం పోలీసులు డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ పి. నరేందర్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తక్కువ సమయంలోనే తన బ్యాగును గుర్తించి, బాధితురాలికి అప్పగించారు. అయితే బ్యాగ్ లోని మొబైల్ ఫోన్ తో సహా.. తన అకౌంట్‌లో నగదుతో పాటు ఇతర విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ఉండటంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## ఇప్పటికే మోసపోయాం..మళ్లీమళ్లీ మోసపోవద్దు

సూర్యాపేట పట్టణంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

రేవంత్ అజ్ఞానంతో చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి

బిఆర్ఎస్ నేత, మాజీ జగదీష్‌రెడ్డి పిలుపు



సూర్యాపేట,ఫిబ్రవరి5(నేషనలిస్ట్ వాయిస్:

మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచిండ్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వ్లలెవేస్తున్నడని, ప్రజలకు ఏం చేస్తాడో చెప్పకుండా అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్ర్యం÷-ర తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోపణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో బిఆర్ఎస్ కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయింద్రని అన్నారు.

## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

### సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన ధర్మాసనం

హైదరాబాద్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

## మేఘాలయ బొగ్గుగనిలో పేలుడు

### పదిమంది కూలీల దుర్మరణం

షిల్లాంగ్,ఫిబ్రవరి5 (నేషనలిస్ట్ వాయిస్):

మేఘాలయలో బొగ్గుగనిలో గురువారం భారీ ప్రమాదం జరిగింది. అందులో పేలుడు సంభవించడంతో 10 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారు. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన కథనాల ప్రకారం.. గనిలో బొగ్గు తవ్వకాలు చేపడుతోన్న సమయంలో ఈ పేలుడు జరిగింది. దాంతో కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో ఎక్కువమంది అస్సాంకు చెందినవారిగా తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అయితే పేలుడుకు గల కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. మేఘాలయలో ర్యాట్‌హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలను 2014లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధించింది. సమాంతరంగా సన్నని గుంతలు తవ్వుతూ బొగ్గును బయటకు తీసే పద్ధతినే ర్యాట్ హోల్ మైనింగ్‌గా వ్యవహరిస్తారు. ఇలా నేలలో ఇరుకైన గుంతలను తవ్వడాన్నే ర్యాట్ హోల్‌గా పేర్కొంటారు. సుమారు నాలుగు అడుగుల వెడల్పుతో మాత్రమే ఉంటుంది. కేవలం ఒక్క మనిషి మాత్రమే వెళ్లగలడు. కాగా.. ఎన్‌జీటీ నిషేధాన్ని నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

## గ్రూప్-1 తీర్పుతో ఊరట

### అభ్యర్థులకు సిఎం అభినందన

హైదరాబాద్,ఫిబ్రవరి 5(నేషనలిస్ట్ వాయిస్):

గ్రూప్ -1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి చేసి చూపించాం.. ఓట్లు అడుగుతున్నాం

## ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ కామారెడ్డి బ్యూరో

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక రెండున్నర సంవత్సరాలుగా అభివృద్ధి చేసి చూపించాం.. అందుకే ఓట్లు అడుగుతున్నామని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ 3, 4, 5, 8, 26, 29, 30, 31వ వార్డులలో ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్య అతథిగా పాల్గొని, భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాటల్లో యథాతథంగా.. అందరూ వచ్చి అభివృద్ధి చేస్తామని వాగ్దానాలు చేస్తారు.. కానీ మేము అభివృద్ధి చేసి, చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడుగుతున్నాం. ముఖం చాటేసిన నాయకులకు బుద్ధి చెప్పండి. ఎన్నికల్లో గెలిచిన తర్వాత రెండున్నర ఏళ్లు ప్రజలకు ముఖం చాటేసిన నాయకులు, మళ్లీ ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారు. కేవలం రెచ్చగొట్టే మాటలతో, కుల మతాల మధ్య చిచ్చు పెట్టి, ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి.



# మున్సిపల్ ఎన్నికల సీట్ల కేటాయింపులో సామాజిక న్యాయం.

## - డా.నరేష్ జాదవ్ ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు



నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.నరేష్ జాదవ్ పట్టణంలోని విద్యానగర్ లో గల డీసీసీ ఆఫీస్ లో గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మహాత్మా గాంధీ,బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం లక్ష్యంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అభ్యర్థుల్లో బీసీలకు 70శాతం సీట్లు కేటాయించామని,ఆదిలాబాద్ మున్సిపాలిటీ లో 49 వార్డుల్లో మహిళల కు 30 శాతం సీట్లు కేటాయించామని తెలిపారు.మున్నూరు కాపులకు- 7, పద్మశాలి కులస్తులకు- 4,యాదవ కులస్తులకు -1,ముదిరాజు కులస్తులకు -3,గౌడ కులస్తులకు -3,గాండ్ల కులస్తులకు -2, నాయి బ్రాహ్మణ కులస్తులకు -1,బెస్త కులస్తులకు -1,పూసల కులస్తులకు -1,ఎస్సీ మహర్ కులస్తులకు- 4,ఎస్సి మాంగ్ కులస్తులకు -1,ఎస్సీ బుడగ జంగ కులస్తులకు -1,ఎస్సీ మాల కులస్తులకు -1,ఎస్సీ మాదిగ కులస్తులకు -2,ఎస్టీ గోండు కులస్తులకు -1,ఎస్టీ లంబాడా కులస్తులకు -2,రెడ్డి కులస్తులకు -2,మైనారిటీ లకు -12 సీట్లు కేటాయించామని తెలిపారు.ఇలా ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీ అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం పాటించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.తెలంగాణ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు.రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంట్,మహిళలకు ఫ్రీ బస్సు,ఇందిరమ్మ ఇళ్ళు,అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ప్రజలకు ఆయన విన్నవించారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ మాయ మాటలు చెప్పి బంగారు తెలంగాణ చేస్తామని వాళ్ళ కుటుంబం బంగారు కుటుంబం గా తయారై రాష్ట్రాన్ని అప్పులకుప్ప మార్చిందని విమర్శించారు.ఇంకోవైపు బిజెపి పార్టీ 12 సంవత్సరాలు మత విద్వేషాలు రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టిస్తూ పరిపాలన చేస్తూ దేశాన్ని నాశనం చేస్తుందని తెలిపారు.కాబట్టి ఓటర్లు విజ్ఞతతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదిలాబాద్ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,మాజీ టీసీ జనరల్ సెక్రెటరీ జనరల్ గండ్రత్ సుజాత,మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి,మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్,మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజా రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్,ఏలేటి అశ్విన్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్,కొండ గంగాధర్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను రూ.134 కోట్ల నిధులు తెస్తే... నీళ్లు కూడా ఇవ్వలేని అసమర్థులు

## మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదలా నిధులు తెస్తా: -ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

కరీంనగర్ కార్పొరేషన్ కు నిరంతరాయంగా నీళ్లను అందించేందుకు కేంద్రం నుండి రూ.134 కోట్లను తీసుకొస్తే... బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు ఆ నీళ్లను కూడా అందించలేక పోయారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. డంప్ యార్డ్ తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు తెస్తే ప్రస్తుత పాలకులు డంపింగ్ యార్డును కూడా తరలించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ను గెలిపిస్తే...కబ్జాలు చేసి జైలు పాలయ్యారని, కాంగ్రెస్ ను గెలిపిస్తే... రెండేళ్లుగా కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యడం లేదని విమర్శించారు. పొరపాటున ఆ రెండు పార్టీలకు ఓట్లేస్తే పన్నులు పెంచి జనం నడ్డి విరుస్తారని హెచ్చరించారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదలా నిధులు తెస్తానని, కరీంనగర్ కు నిరంతరాయంగా నీళ్లిస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ స్థలం కోసం తీర్మానం చేయడంతోపాటు డంపింగ్ యార్డును సైతం తరలిస్తానని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బొమ్మకల్, క్రిష్ణానగర్, గాంధీ బొమ్మ, సీతారాంపూర్ హనుమాన్ చౌరస్తా ప్రాంతాల్లో 6, 34, 54, 53, 65,1, 23 డివిజన్ల అభ్యర్థులు మేకల వెంకటేశ్, ఎలగందుల నందకుమార్, గొట్టిముక్కల ఉమా వెంకటరమణ, కొంపెల్లి శ్వేత రమణ్ కుమార్, కమటం తిరుపతి, బారి అపర్ణ, పాదం శివరాజ్ లను గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

### బొమ్మకల్ లో.....

మినీ బంజర హిల్స్ లో ఉండాల్సిన బొమ్మకల్ అనాథగా మారడానికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసలు ఎన్నడు పట్టించుకున్న పాపాన పోలేదు. బొమ్మకల్ గ్రామపంచాయతీ ద్వారా రూ. 50 కోట్ల వరకు ఆదాయం వస్తుంటే...గత పాలకులు ఈ గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలిపినా ఎన్నడూ పట్టించుకోలేదు. బైపాస్ రోడ్డులలో గతంలో ఎప్పుడూ రాత్రివేళ ప్రమాదాలు జరిగేది. ఈ ప్రాంత ప్రజలు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ ముప్పును నివారించేందుకు.. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాజీవ్ రహదారి దారిపొడుగున సెంట్రల్ లైటింగ్ సిస్టం ను నేను ఏర్పాటు చేయించాను. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే.. మీ ఇంటి పన్నులు కూడా పెంచి మిమ్మల్ని దివాలా తీస్తారు. ఇంటి పన్ను పెరగదు ఇక్కడ అభివృద్ధి జరగాలంటే మా అభ్యర్థిని గెలిపించండి.

### క్రిష్ణా నగర్ లో....

యజ్ఞ వరాహ స్వామి టెంపుల్ ఏరియా, కాపు వాడ, కృష్ణానగర్ లలో ఈరోజు రోడ్లు మనం నడిచేందుకు వీలుగా ఉన్నాయి.. వాహనాలు వెళ్లేందుకు సులువుగా ఉన్నాయంటే.. దానికి కారణం కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సీటీ నిధులే.. నేను రూ.134 కోట్ల నిధులు తెస్తే... నీళ్లు కూడా ఇవ్వలేని అసమర్థులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు. కేంద్రం నుండి రూ.50 కోట్లు తెస్తే డంపింగ్ యార్డును తరలించకలేకపోతున్నరు. మీరు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపిస్తే...కబ్జాలు చేసి జైలు పాలయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే... రెండేళ్లుగా కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యలేకపోయారు. ఆ రెండు పార్టీలకు ఓట్లేస్తే పన్నులు పెంచి జనం నడ్డి విరుస్తారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదలా నిధులు తెస్తా. కరీంనగర్ కు నిరంతరాయంగా నీళ్లిస్తా... డంపింగ్ యార్డును తరలిస్తా. పన్నులు పెంచకుండా కరీంనగర్ లో అభివృద్ధిని కొనసాగిస్తా. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే



జాగాలిప్పిస్తారు...ఇండ్లు కట్టిస్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే... మీ జాగాలను కబ్జా చేస్తారు. ఆలోచించి ఓటేయండి...బీజేపీని ఆశీర్వదించండి

### గాంధీ రోడ్డులో....

గాంధీ రోడ్డు, వైశ్య భవన్, రాజీవ్ చౌక్ ,వీక్లీ మార్కెట్, నాక చౌరస్తా అశోక్ నగర్ ఈ ప్రాంతంలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగవడానికి కేంద్ర ప్రభుత్వం నిధులే కారణం. బొమ్మ ఎంకన్న ఇంటి వరకు రోడ్డు అప్పుడు ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా ఉందో ఒకసారి ఆలోచించండి. ఇప్పుడున్న ఈ గాంధీ జంక్షన్ కూడా స్మార్ట్ సిటీ నిధులతోనే సుందరంగా తీర్చిదిద్దాము. నగరం నగడి బొడ్డున ఉన్న ఈ అశోక్ నగర్ సాయి నగర్ శర్మ నగర్ సాయి నగర్ లో మంచినీటి సౌకర్యం విషయంలో కొంత ఇబ్బంది ఉందని నా దృష్టికి వచ్చింది. కరీంనగర్ మేయర్ గా బిజెపి అభ్యర్థి ఎన్నికైన కొన్ని నెలల్లోనే ఇక్కడ తాగునీటి ఇబ్బంది తీరుస్తాను. ప్రస్తుతం దినం తప్పించి దినం వస్తున్న నీళ్లను ప్రతినిత్యం అందే విధంగా చొరవ చూపిస్తాను..అమృత్ 2.0 కింద 147 కోట్లు నగరానికి వచ్చాయి. అందులో పైప్ లైన్ లో రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుంది అది పూర్తవుగానే తాగునీటికి కటకటా లేకుండా పోతుంది. ఇక అన్నింటికన్నా ముఖ్యంగా కార్ఖానా గడ్డ హైస్కూల్లో సుమారు 1000 మంది పేద విద్యార్థులు చదువుతున్నారు. వారికి ఉచితంగా సైకిళ్లను ఇచ్చాను.అంతేకాకుండా కార్పొరేట్ స్కూల్ మాదిరిగా డిజిటల్ స్మార్ట్ బోర్డులను ఏర్పాటు చేసి వాళ్లకు విద్య బోధన అందిస్తున్నాం. పిల్లలందరూ ట్యాబు లాప్టాప్లను యూస్ చేసి చదువు కుంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడి లేనివిధంగా ఇక్కడ ప్రభుత్వ విద్యార్థులకు అది నేను కేంద్ర ప్రభుత్వం నిధులను అందించడం ఆనందంగా ఉంది. మేం అభివృద్ధి నినాదం తో ఓట్లు అడుగుతున్నాం. వాళ్ళు మతం పేరుతో రెచ్చకొట్టి లబ్ది పొందాలనుకుంటున్నారు. ఇయాల రేవంత్ రెడ్డి వస్తే, రేపు వాళ్ళ అన్న ఓవైసీని తీసుకొచ్చి రెచ్చగొట్టపోతున్నారు.

### సీతారాంపూర్ లో...

సీతారాంపూర్ ఆరేపల్లి ఈ ప్రాంతంలో గతంలో ఉన్న మాజీ సర్పంచులు మాజీ కార్పొరేటర్లు అసలు అభివృద్ధిని పట్టించుకోలేదు. వాళ్ల స్వలాభం కోసమే ఆ పదవుల్ని మీ అందరి ఓట్ల ద్వారా అందుకున్నారు. కానీ ఇక్కడ ప్రజలకు వాళ్ళు ఒరగబెట్టింది ఏమీ లేదు.భూ దందాలతో రెచ్చిపోయారు అందిన జానేడు జాగను కూడా ఆక్రమించుకున్నారు. ఆరేపల్లి సీతారాంపూర్ లో ప్రస్తుతం తాగునీటి పైప్లైన్ల పనులు జరుగుతున్నాయి. అవన్నీ అమృత్ 2.0 కింద రూపాయలు 147 కోట్లతో కేంద్ర ప్రభుత్వం వచ్చిన పైసలతోనే జరుగుతున్నాయి. ట్యాంకులు, పైప్ లైన్లు రిజర్వాయర్లు, సంపౌజులు కడుతున్నారు. అవన్నీ మోది గారు ఇచ్చిన పైసలే.. వాళ్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే.. మేము ప్రజల దాహార్తిని తీరుస్తున్నాం. నిధులు నిధులు ఇచ్చి నీళ్లు తాగించేది మేము. భయపెట్టి భూదందాలు చేసేది వాళ్లు.. పేదల పక్షాన కొట్లాడేది మేము... మా వాళ్లు గరీబోళ్లు....వాళ్లలో కొందరు గలీజోళ్లు.. బోత్ ఆర్ నాట్ సేమ్.కరీంనగర్ లో బిజెపి జోష్ ని చూసి కరీంనగర్ లో ఒక నాయకుడికి హైబీపీ వచ్చిందట. మరొక నాయకుడికి లోబీపీ వచ్చిందట. కట్టు కథలు చెప్పుట్ల.. హామీల కోతలు కోసుట్ల కాంగ్రెస్ వాళ్ళు ధీరులు.. బురిడీ కొట్టించడంలో, భూములు కబ్జాలు చోట్ల.. ప్రజల పైసలు మింగుట్ల.. బి హాఆర్ఎస్ వాళ్ళు శూరులని అన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి..

## - కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

## - కాంగ్రెస్ ఇంచార్జీ సునీల్ కుమార్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

భీంగల్ పట్టణ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆయన, ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్, సహకార చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనోత్పత్తి చైర్మన్ అన్వేష్ రెడ్డి లతో కలిసి, భీంగల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఈ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందించిందని, గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఒక్క భీంగల్ పట్టణానికే 200 లకు పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పుడు ఆ ఇండ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. భీంగల్ పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని అన్నారు. భీంగల్ పట్టణ అభివృద్ధిని గత ప్రభుత్వం పక్కన పెట్టిందని, కాని ఈ ప్రజా ప్రభుత్వం ప్రతి వార్డులో మురికి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణం కొరకు, త్రాగునీటి సదుపాయం కొరకు 54 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, పనులన్నీ నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. భీంగల్ పట్టణంలో గల కేజీబీవీ పాఠశాలను 40 లక్షల రూపాయలతో మరమ్మతులు చేయించి, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. భీంగల్ మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలని అభివృద్ధి చేసే బాధ్యతా తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం శ్రీరాంపూర్ లో గురువారం సర్పంచ్ పద్మఎర్రన్న ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సంబందించిన సమస్యలు గుర్తించడానికి ప్రజాబాట నిర్వహించారు. శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులతో ప్రతిపాదన చేశారు. విద్యుత్ సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధించిన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విలాస్, సబ్ ఇంజనీర్ మహేష్, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ ఏఈ, ఈఈ, లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్ లు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు,




# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 05 :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జనరల్ అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డిల సమక్షంలో గురువారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండ మైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సాయన్న, డీఈఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో.. కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా ఈరవత్రి అనిల్ నియామకం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా తనను నియమించడం పట్ల గురువారం ఎండిసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ గా నియామకానికి చొరవ తీసుకున్న పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్-ఛార్జి మీనాక్షి నటరాజన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనను ప్రతి ఇంటికి చేరవేస్తూ, నిజామాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ విజయాన్ని అందించే దిశగా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఏఐఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో గురువారం ఏఐఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ పాదయాత్ర చేస్తూ విస్తృతంగా పర్యటించారు.గల్లి గల్లి తిరుగుతూ అందరికి సలాం చేస్తూ ఆత్మీయంగా పలకరించారు.ఇంటింటికీ,గడప గడపకూ తిరుగుతూ మజ్లిస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కాలనీల్లో ప్రజలు ఆయనకు పూలమాలలతో సత్కరించి,ఘనస్వాగతం పలికారు.ప్రచారంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్,పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలి: ఎస్ఈసీ రాణి కుముదిని

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

ఈ నెల 11న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం గురువారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉండాలని, పోలింగ్ కేంద్రం బయట కూడా సీసీ కెమెరా ఉండేలా చూడాలని ఆదేశించారు. పోలింగ్ కు సంబంధించి బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్, ఇతర సామగ్రి ఏర్పాట్లపై సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఆరా తీశారు. ఈ నెల 16న వార్డు సభ్యులు, కార్పొరేటర్లతో ముందుగా ప్రమాణ స్వీకారం చేయించాలని వివరించారు. ఫారం 1, 2, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎక్స్ ఆఫిషియో ఓటు హక్కు తదితర అంశాలపై తెలిపారు. అనంతరం ఇన్ డైరెక్ట్ ఎలక్షన్ లో భాగంగా మున్సిపల్ చైర్మెన్, మేయర్ ఎలక్షన్ నిబంధనల ప్రక్రారం గెజిటెడ్ అధికారుల సమక్షంలో నిర్వహించాలని ఆదేశించారు. కోరం లేక వాయిదా పడితే 17న నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.



## 67 వార్డుల్లో ఎన్నికలు

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో మొత్తం 67 వార్డులు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ పూర్తి అయిందని, మిగితా బ్యాలెట్ పేపర్ సిద్ధం అవుతుందని వివరించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పూర్తి చేసామని తెలిపారు. సిరిసిల్ల జోనల్ ఆఫీసర్లు, ఆర్ఓ, ఏఆర్ఓలు, పీఓ, ఏపీఓలకు శిక్షణ ఇచ్చామని, శుక్రవారం వేములవాడ లో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ నెల 7న మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను ఎస్పీతో కలిసి పరిశీలించామని వెల్లడించారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఇన్ డైరెక్ట్ ఎలక్షన్ ఎస్ఈసీ నిబంధనల ప్రకారం పూర్తి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్. ఎన్నికల అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్ష



**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 05 :**

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసంరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా అధికారులతో, సీఎంఓ కార్యాలయం నుంచి హాజరైన భద్రతా విభాగం అధికారులతో కలిసి గురువారం తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిచ్పల్లి మండలం బర్దీపూర్ శివారులో ఏర్పాటు చేసిన బహిరంగ సభాస్థలి ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను నిశితంగా పరిశీలన చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయ్ కు ఎలాంటి అడ్డంకులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బహిరంగ సభకు వచ్చే వారి వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఎంపిక చేసిన ప్రదేశంలోనే వాహనాలు నిలిపేలా చూడాలన్నారు. సీఎం సభకు విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, సభకు హాజరయ్యే వారికి తాగునీరు వంటి వసతులు కల్పిస్తూ, ప్రథమ చికిత్స సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసు అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అన్నారు. ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీఎంఓ కార్యాలయ భద్రతా అధికారి మాధవరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, ప్రకాష్, మస్తాన్ అలీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి



**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 05 :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విధులలో నిమగ్నం అయి ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఐ.డీ.ఓ.సీ(కలెక్టరేట్), మున్సిపల్ కార్యాలయాలలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఐ.డీ.ఓ.సీ(కలెక్టరేట్)లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. అదేవిధంగా బోధన్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు బోధన్ మున్సిపల్ కార్యాలయంలో, ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో, భీంగల్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు భీంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ నెల 07, 08 తేదీలలో ఆయా కార్యాలయాల పని వేళల్లో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని, ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఈ నెల 08న పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# సంపాదకీయం

### మోహన్ బాబు వర్సిటీలో

## సినిమా తరహా శిక్షలా ?

నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం. వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

# ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్న జీవనశైలి.

## ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు

పెరుగుతున్న జీవనశైలి వ్యాధులు అన్ని వయసుల ప్రజల జీవితం మీద ప్రభావితం చూపుతున్నాయి పాతధరం జీవనశైలిలో భౌతిక శ్రమ ఎక్కువగా ఉండేది కానీ ఆధునిక జీవనశైర్యలు శారీరక శ్రమ తక్కువగా అవుతుంది. దీని ప్రభావంగా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి ముఖ్యంగా మన దేశంలో అకాల మృత్యువులకు ఆర్య శాతం వరకు జీవనశైలి వ్యాధులే కారణమవుతున్నాయి ఆధునికత పేరుతో చెప్పి మన ఆరోగ్యాన్ని మనమే నాశనం చేసుకుంటున్నాం మన చేతుల చేత మన ఆరోగ్యాన్ని తుడిచిపెడుతున్నారు జీవనశైలి వ్యాధులలో ముఖ్యంగా గుండె జబ్బులు మధుమేహం అధిక రక్తపోటు లాంటి సమస్యలు అధికంగా ఉన్నాయి. ఫాస్ట్ ఫుడ్ శారీరక వ్యాయామం లోపం తినే విధానం ఒత్తిడి గల జీవనశైలి ఇవన్నీ ముఖ్య కారణాలు మహానగరాల్లో జీవించే ప్రజల్లో ఈ వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయి 30 ఏళ్ల లోపు వారికి హార్ట్ ఎటాక్ వస్తుండడం కేవలం జీవనశైలిలో మార్పుల వల్ల జరుగుతుంది ఆహారం అలవాట్లలో మార్పు ఫిజికల్ యాక్టివిటీ లోపం ఒత్తిడి మరియు నిద్రలేమి వల్ల నానాటికి జీవన శైలి వ్యాధులు పెరుగుతున్నాయి ఆధునిక జీవనశైలిలో మానవుడు ఆరోగ్యాన్ని తాకట్టు పెడుతున్నాడు బిజీ షెడ్యూల్ ఆరోగ్యం పై నిర్లక్ష్యం వంటి వాటితోపాటు స్మార్ట్ఫోన్ వినియోగం కూడా ప్రభావం చూపుతుంది జీవనశైలి మార్పులు శరీర ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తున్న మానసిక ఆరోగ్యానికి పరిరక్షించే కొన్ని చిట్కాలు ముఖ్యమైనవి. రోజు ఒకే సమయానికి నిద్ర భోజనం కార్యాచరణ ఉండేలా జీవనశైలి సజావుగా ఉండాలి కనీసం 30 నిమిషాలు వ్యాయామం లేదా యోగ ప్రాణాయామం చేయడం మనశ్శాంతికి దోహదం చేస్తుంది. ధ్యానం మరియు శ్వాస నియంత్రణ తో ఒత్తిడిని తగ్గించుకోవచ్చు ఆహారంలో పండ్లు కూరగాయలు ఒమేగా తిరిగి వంటి వాటిని చేర్చాలి నిద్ర పరిపూర్ణం గా ఉండేలా చూసుకోవాలి ఏడు నుంచి 8 గంటలు అవసరం స్నేహితులు కుటుంబ సభ్యులు అనుబంధం కొనసాగించాలి సెల్ఫోన్ వినియోగాలను నియం త్రించాలి. మనసు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా జీవితం సంతృప్తికరంగా మార్పు అవుతుంది. ప్రస్తుతం ఆధునిక జీవనశైలి మనిషిని పోయేంతరంగా మార్చేసింది పనుల ఒత్తిడి సమయపు దాగింపు సామాజిక వర్ధిల్లు అన్ని కలిసి వచ్చి మనుషులను కలవరం చేస్తున్నాయి నిత్యం పరుగులు పెట్టే జీవితంలో మనసుకు తృప్తి లేక శరీరానికి విశ్రాంతి లేకుండా పోతుంది ఈ ఒత్తిడితో శ్వాస కూడా భారంగా అనిపిస్తుంది ఒత్తిడి వల్ల మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయి ఆరోగ్యం పాడవుతుంది ఆనందం దూరమవుతుంది ఆర్థిక విజయాల కోసం కష్టపడుతూ మనిషి తన నిస్సారంగా మారుతున్నాడు భౌతిక విజయం కోసం పరిగెత్తే యుగంలో మనసుకు నయం కలిగించే ప్రశాంతత అరుదైపోతుంది ఈ పరిస్థితిలో మన మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం అవసరం.

**మానసిక ప్రశాంతత అత్యవసరమైన ఔషధం.**




ప్రజలు తమ జీవనశ్యాలని పునః పరిశీలించాలి రోజు క్రమంగా వ్యాయామం సమతుల్య ఆహారం సరైన నిద్ర మానసిక శాంతి కోసం యోగా ధ్యానం లాంటి కార్యక్రమాలు అనుసరించాలి ప్రభుత్వం ఆరోగ్యశాఖ ఈ విషయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అలాగే కుటుంబ సభ్యుల మందదు ప్రోత్సహం కూడా ఎంతో అవసరం ఈ నేపథ్యంలో ప్రజలందరూ తమ జీవన శైలిని మెరుగుపరుచుకునే కృషి చేయాల్సిన అవసరం ఉంది అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది నవ్వు జాడలేని ముఖాలు నిరాశతో కూడిన కన్నులు ఇవే ఆధునిక జీవిత గుర్తులు ఈ బతుకు జట్కబండిలో ఏం కోల్పోయామో నెమ్మదిగా తెలుసుకుంటున్న కానీ చాలా ఆలస్యం అయిన తర్వాత ఒత్తిడిలో మునిగిపోయిన ఈ సమాజాన్ని ఓ కాసింత ప్రశాంతత ఇప్పుడు అత్యవసరమైన ఔషధం రోజు వాకింగ్ వెళదాం మిత్రులతో కబుర్లు చెప్పుదాం దగ్గరి మిత్రులు బంధువులతో కాసేపు మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకుందాం ఒత్తిడి కి గురి కాకుండా చూసుకుందాం ఎప్పటి పనిని అప్పుడే చేద్దాం

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి: జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**



రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా.. నిజాయితీగా ఎంతో జాగరూకతతో నిర్వర్తించాలని ఆదేశించారు. నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ఈసీ హ్యాండ్ బుక్ వెంట ఉండాలని, ఎస్ ఈసీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని వివరించారు. సిరిసిల్లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని సూచించారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకువెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకొని తీసుకువెళ్లాలని ఆదేశించారు. గుర్తింపు కార్డు ఉన్న పోలింగ్ ఏజెంట్స్, ఎన్నికల అధికారులు మినహా ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి అంతా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిర్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించి అప్పగించాలని వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 7, 8 తేదీల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, సిబ్బందికి కనీస వసతులు, భోజనం ఇతర సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, డిఈవో జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ ఉన్నారు.

# ఆధునిక పంటల సాగుకు రైతులను అధికారులు ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 05.**

ఆధునిక పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేలా అధికారులు చేయూతను ఇవ్వాలని అన్నారు. పంట మార్పిడి విధానం రైతులకు అలవాటు చేయాలని తెలిపారు. సహజ ఎరువుల వాడకం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. అవసరాన్ని బట్టి భూసార పరీక్షలు నిర్వహిస్తూ, మోతాదుకు మించిన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. ప్రస్తుత కాలంలో సేంద్రీయ పంట ఉత్పత్తుల డిమాండ్, ప్రాముఖ్యత, లాభాలు, సాగు మెలుకువలు, అధికారులు రైతులకు వివరించి, ప్రోత్సహించాలని సూచించారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద నిర్దేశించిన అన్ని లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. రైతులందరికీ ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలు తప్పనిసరిగా అందించాలని వివరించారు. క్షేత్ర స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం మరింత పెంచాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంటల సాగుతో రైతులు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చునని, అలాగే ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాల విషయాలు రైతులకు తెలియజెప్పి, ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచాలని అన్నారు. దీనితో పాటుగా రైతులకు అధిక లాభసాటిగా ఉండే ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, పూల పంటల విస్తారం పెంచే విధంగా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఎడిఎ లు విద్యాసాగర్, శ్రీనివాస రాజు, సుజాత, వీణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలో 08.12.2024న భార్యను హత్య చేసిన కేసులో నాందేడ్ జిల్లా బిలోలి తాలూకా, బిల్కోని గ్రామానికి చెందిన భర్త జంగా రాజు గంగారాం(34)కు ఆర్మూర్ మహిళా కోర్టు జడ్జి దుర్గా ప్రసాద్, జీవిత ఖైదుతో పాటు పదివేల జరిమానా విధించారని బుధవారము ఎస్పై కే.శైలంధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ ఇంచార్జీ, మాజీ మంత్రి మున్సిపల్ ఎన్నికల ప్రచారం

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 05.

నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా నిర్మల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కుచాడి శ్రీహరి రావ్ కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి ఆధ్వర్యంలో 17 వ వార్డ్ అస్రాకాలనీ లో ఇంటి ఇంటి ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి కాంగ్రెస్ అభ్యర్థి ఫెరోజ్ కు ఓటు వేయాల్సిందిగా కోరారు.

ఈ ప్రచార కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాజిద్ అహ్మద్ ఖాన్, గ్రంధాలయ మాజీ చైర్మన్ రాజేందర్ కాంగ్రెస్ నాయకులు వాజిద్ అహ్మద్ ఖాన్, సబా కలీమ్, మజ్ హర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





# బ్యాలెట్ పేపర్ల ముద్రణ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 05.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, బ్యాలెట్ పేపర్ల ముద్రణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం పట్టణంలోని ఆదర్శనగర్ లో గల విజయ్ ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్రెస్ లో, మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైనన్ని బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణలో ఎటువంటి లోపాలు తలెత్తకూడదని పేర్కొన్నారు. అనధికార వ్యక్తులను ఎవరిని ముద్రణ కేంద్రంలోకి అనుమతించకూడదని చెప్పారు. ముద్రణ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేంతవరకు పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలని వివరించారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విధులు కేటాయించిన సిబ్బంది, ముద్రణ తీరును మొత్తం క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జెడ్పీ సీఈవో శంకర్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గస్థాయి సిఎం కప్ పోటీల్లో కబడ్డీ జట్టు విజేత

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీల్లో ముస్తాబాద్ మండల కబడ్డీ జట్టు ప్రథమ స్థానం సాధించిందని గురువారము ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి హర్షం వక్తం చేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు అనిల్ గౌడ్, రాజశేఖర్, పర్శరాములు, శ్రీనివాస్, శ్యామ్ సుందర్ లు పాల్గొన్నారు.



# ఆర్ యు పి పి టీ ఎస్ క్యాలండర్ ఆవిష్కరణ

నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి భూపాల్ పల్లి

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు టీ ఎస్ తెలంగాణ రాష్ట్ర శాఖ చేత రూపొందించబడ్డ నూతన ఏడాది క్యాలండర్ ను జిల్లా శాఖ ద్వారా మహదేవ్ పూర్ మండలం సూరారం స్కూల్ కాంప్లెక్స్ లో ఇంచార్జ్ హెచ్ ఎం జరుపుల రవీందర్ ఆర్ యు పి పి భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు కండెం రాజేందర్ ప్రధాన కార్యదర్శి పెనుకుల యాదగిరి లు ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ పండితులు మరియు బాషోపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆర్ యు పి పి టి ఎస్ పనిచేస్తుందని అన్నారు సీనియర్ ఉపాద్యాయులు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పెండింగ్ డి ఎ లు విడుదల చేయాలని పి ఆర్ సి త్వరగా వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు భూపాల్ పల్లి జిల్లాలో ఆర్ యు పి పి టి ఎస్ ను బలోపేతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో గొంతి సుధాకర్ రెడ్డి నగేష్ నర్సింహ స్వామి సునీత రాజమణి సాజిద మరియు అయిదు మండలాల పండితులు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు




# జిల్లా పరిధిలో జాతీయ రహదారులకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలి

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 05.

జిల్లా పరిధిలో జాతీయ రహదారులకు అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జాతీయ రహదారి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని అన్నారు. రహదారుల వెంబడి పటిష్టమైన లైటింగ్ ఉండాలని అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో వివిధ రకాల సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జీబ్రా క్రాసింగ్ లు, ఇతర క్రాసింగ్ మార్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల పైన జరుగుతున్న మరమ్మత్తుల పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చేపట్టే భద్రత చర్యల వల్ల రహదారుల వెంట ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జాతీయ రహదారి సంస్థ ఇంజనీరింగ్ అధికారి సుభాష్ బాబు, ఆర్ అండ్ బి డిఈఈ భీమ్ సింగ్, మున్సిపల్, ఇంజనీరింగ్, రవాణా శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

## జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పలు కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్ గురువారం పరిశీలించారు. దివ్యాంగులకు ర్యాంప్, పోలింగ్ అధికారులు, సిబ్బందికి తాగునీరు, టాయిలెట్స్ అన్ని వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

### టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి

పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు టైమ్ టేబుల్ ప్రకారం చదవాలని ఇంచార్జి కలెక్టరు సూచించారు. కుసుమ రామయ్య హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు తరగతులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎందరు విద్యార్థులు చదువుతున్నారు? ఈ రోజు తరగతికి ఎందరు హాజరయ్యారో ఆరా తీశారు. విద్యార్థులు అందరూ తరగతికి వచ్చేలా ఉపాధ్యాయులు చూసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించారు. జీవశాస్త్రం టీచర్ బోధిస్తుండగా.. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ వారం ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత పదేండ్ల ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని పేర్కొన్నారు. రాసిన సమాధానాలు ఒకసారి చెక్ చేసి ఎక్కడయినా లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని, ప్రతి రోజూ స్టడీ హవర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటల పాటు చేయాలని సూచించారు. మార్చి 10వ తేదీ వరకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రాక్టీసు టెస్ట్ లు, రివిజన్ పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ గురువారం తాసిల్దార్ రామచంద్రం కు సర్పంచ్ భర్త రవి నాయక్, ఉపసర్పంచ్ వేణు, వార్డు సభ్యులు ప్రతిపత్రాన్ని అందజేశారు.



# కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యాలయాలు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

సిరిసిల్ల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 13, 29, 34, 35వ వార్డులలో నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో కలిసి, కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యాలయాలను ప్రారంభించారు. కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి, కాంగ్రెస్ విజయం సాధించాలన్నారు.



# అమ్మిన భూమీ వేరొకరికి రిజిస్ట్రేషన్ యత్నం..

## మనోస్థాపంతో బాధితుల ఆత్మహత్యాయత్నం

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

50 ఏళ్ల కిందట కొన్న భూమికి పట్టా కాకపోగా, భూమి యజమానీ ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించే యత్నం చేయబోగా, బాధితులు మనస్థాపానికి గురై, ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టగా, రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. తండావాసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా వాసి ధరంసోత్ రాజవ్వ శంకర్ దంపతులు సుమారు 50 ఏళ్ల కిందట తెర్లమద్ది గ్రామానికి చెందిన సుజాత శ్రీధర్ రావు 73/1, 196/ఏ సర్వే నంబర్ లో మూడు ఎకరాల 16 గుంటలు భూమిని కొనుగోలు చేశారు. అప్పటినుండి వారు భూమిని సాగు చేసి పంటలు పండిస్తున్నారు. రాజవ్వ కూతురు నిర్మల వరకట్నంగా అల్లుడు రవికి ఒక ఎకరం భూమి రాసి ఇచ్చింది. వారంతా ఆయా పొలంలో ఇల్లు కట్టుకొని, అక్కడే సాగుబడి చేసుకుంటున్నారు. కాగా భూమి విక్రయించిన యజమాని హైదరాబాదులో స్థిర నివాసం ఉంటూ, రిజిస్ట్రేషన్ విషయములో తీవ్ర జాప్యం జరిగింది. ఇదిలా ఉండగా మధ్యవర్తులు స్వార్థ చింతనతో వేరే వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించే యత్నం చేస్తున్న క్రమంలో ఈ సమాచారం తండాలో తెలిసి, గురువారము తాసిల్దార్ కార్యాలయానికి బాధితులతో పాటు 50 మంది ఊరి జనం తరలివచ్చి, తాసిల్దార్ రామచంద్రం ను కలిసి, వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన తాసిల్దార్, భూమి యజమాని వేరే వారి పేరిట భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా సైట్లో బ్లాక్ చేసి పెట్టారు. కాగా తమ భూమి తమకు వస్తుందో లేదోనని మనస్తాపం చెంది రాజవ్వ తోపాటు కూతురు అల్లుడు పెట్రోల్ చల్లుకొని ఆత్మహత్యయత్నానికి దిగారు. రెవెన్యూ సిబ్బంది అడ్డుకొని, వారికి సముదాయించి, భూమి ఇకముందు ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ కాదని స్పష్టం చేయడంతో సమస్యకు తెరపడింది.



# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రతిపాదనలు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారము ఎంపీడీవో పి.లచ్చాలు ఆధ్వర్యంలో రాబోవు వేసవి కాలం నీటి సమస్యల పై సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సమస్యాత్మక వార్డులలో త్రాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రతిపాదనలు సంసిద్ధం చేశారు. కార్యక్రమంలో డిపిఓ సర్ఫుద్దీన్, ఎంపీఓ వహీద్, గ్రామ సర్పంచులతో పాటు ఇంట్రా ఈఈ, డీఈఈ ఏఈ, గ్రిడ్ ఈఈ, డీఈఈ, ఏఈ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ పై నోరు జారితే ఖబర్దార్ కేటీఆర్

### - కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే లాగులో తొండలు ఇడుస్తాం

### - తీవ్రంగా హెచ్చరించిన జల్లపల్లి నరేందర్ - సంజయ్ యాదవ్ శేఖర్ యాదవ్

**శంషాబాద్. ఫిబ్రవరి 5. నేషనలిస్ట్ వాయిస్.**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని పిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జిల్లపల్లి నరేందర్ . శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లనగోయిల సంజయ్ యాదవ్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరుకుడా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తీవ్రంగా హెచ్చరించారు . గురువారం సాతంరాయి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మైనార్టీ అధికారిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఏక వచనంతో సంబోధిస్తూ మాట్లాడడాన్ని. కౌశిక్ రెడ్డి రాష్ట్రస్థాయి అధికారులు పట్టుకొని తుర్కోడు అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సెక్యులర్ దేశంలో ఉంటూ మతోన్మాదిలా మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదని హెచ్చరించారు. పచ్చి తాగుబోతు కేసీఆర్ ను జాతిపిత అని సంబోధించడం సమంజసం కాదన్నారు . చీకటి పడితే బారు తెల్లవారితే దర్బారు నిర్వహించే కెసిఆర్ ఎలా జాతిపిత అవుతారని ఆయన ఆదర్శంగా తీసుకొని యువకులందరూ మద్యం బాటిళ్లు పట్టుకొని తిరగాలని వారు ప్రశ్నించారు. తెలంగాణ కెసిఆర్ సాధించలేదని తెలంగాణ సాధనలో ఆయన కుటుంబ సభ్యులు ఎవరైనా ప్రాణాలు అర్పించారా? అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం శ్రీకాంత్ చారి. యాదయ్య. యాదిరెడ్డి. లాంటివారు ప్రాణాలను తృణప్రాయంగా భావించి తెలంగాణ పోరాటం చేశారని వారి శవాల మీద టిఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందారని ఆరోపించారు. యువకులు విద్యార్థుల ప్రాణ త్యాగాలను చూసి చలించిపోయిన సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించారని నరేందర్. సంజయ్ యాదవ్. శేఖర్ యాదవ్ తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆయన కుటుంబం లక్షల కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించి ప్యాలెస్ లో నిర్మించుకున్నారని వందలాది ఎకరాల్లో ఫామ్ హౌస్ లు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్. గుంటి ప్రవీన్ కుమార్ ( మిట్టు). పాల్సన్ తదితరులు పాల్గొన్నారు.






## రామలింగేశ్వర దేవస్థానాన్ని రామేశ్వర దేవాలయ కమిటీ పునర్ నిర్మిస్తున్న సందర్భం లో 30 వేల రూపాయలు అందజేత

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 నేషనలిస్ట్ వాయిస్**

బల్మూర్ మండల పరిధిలోని గోదల్ రామలింగేశ్వర దేవస్థానానికి ఆర్థిక సహాయం అందించిన గోదల్ హమాలీ సంఘం గోదల్ గ్రామంలో 150 ఏళ్లకు పైబడిన చరిత్ర కలిగిన శ్రీ రామలింగేశ్వర దేవస్థానాన్ని రామేశ్వర దేవాలయ కమిటీ పునర్ నిర్మిస్తున్న సందర్భంలో గోదల్ హమాలి సంఘం నుంచి ముందుకు వచ్చి 30016 రూపాయలను ఆర్థిక సహాయం అందించిన మీ అందరికీ రామేశ్వర దేవాలయ కమిటీ తరపున హమాలి సంఘం లో ఉన్న ప్రతి సభ్యునికి పేరుపేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము .



## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామ సర్పంచ్ అతినారపు శివకుమార్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 నేషనలిస్ట్ వాయిస్**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు సద్వినియోగం చేసుకోవాలని రాంపూర్ గ్రామ సర్పంచ్ అతినారపు శివకుమార్ అన్నారు. గురువారం లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఉపాధి పనిలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న హరితహారం మొక్కలు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్టయ్య. పంచాయతీ కార్యదర్శి ప్రేమాయ సీనియర్ మేట్ శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సమస్య పరిష్కారం గ్రామ సర్పంచ్ శేఖర్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 నేషనలిస్ట్ వాయిస్**


లింగాల మండల పరిధిలోని సూరాపూర్ గ్రామంలో ఇటీవల కొన్ని కాలనీలో నీటి సమస్య ఉండడంతో సమస్య గురించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా దృష్టికి గ్రామ సర్పంచ్ శేఖర్ తీసుకు వెళ్లడంతో. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా స్పందించి ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి పైప్ లైన్ బాగు చేశారు. ప్రజలందరికీ త్రాగునీరు అందుతుందని గ్రామ సర్పంచి శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లలిత. తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్నవారికి అండగా యువత సహాయ వేదిక

**దండేపల్లి పిబ్రవరి-05(నేషనలిస్ట్ వాయిస్)**


దండేపల్లి మండలం ధర్మారావుపేట్ గ్రామంలో మామిడి రమేష్ కొద్దిరోజుల క్రితం చెట్టుమీది నుండి కిందపడడంతో కోలుకోలేని పరిస్థితిలోకి వెళ్లడం జరిగింది అందువలన ధర్మారావుపేట్ యువత సహాయ వేదిక ఆధ్వర్యంలో ధర్మారవుపేట్ గ్రామం మరియు పక్క గ్రామాల ప్రజలు డొనేట్ చేసిన అమౌంట్ మరియు నిత్యావసర సరుకులు గురువారం సర్పంచ్ కొత్త ధర్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చెంద్,చేతుల మీదుగా 38,012 /రూపాయలు నగదు మరియు నిత్యావసర సరుకులు అందించారు ఈ కార్యక్రమంలో యువత సహాయ వేదిక సభ్యులు కొల్లూరి రమేష్, కుమ్మరి భూమేష్, దాసరి తిరుపతి, కొత్త సతీష్, రాజశేఖర్, మామిడాల మొగిలి,పాలజీ తిరుపతి, కొల్లూరి రాజవంశీ, నీరటి తిరుపతి, దాసరి అంజి, శుభాష్ మరియు యువకులు, మహిళలు పాల్గొన్నారు



## మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి పిఏ నిరంజన్ గారి కూతురు ఎంగేజ్మెంట్ మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 నేషనలిస్ట్ వాయిస్**

పెద్దకొత్తపల్లి మండలంలో వాసవి ఫంక్షన్ హాల్ లో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి పిఏ ఎండి నిరంజన్ గారి ఆహ్వానం మేరకు వారి కుమార్తె ఎంగేజ్మెంట్ కి పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గారు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెన్న చర్ల మాజీ ఎంపిటిసి రవికుమార్ బై రాముడు సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు మడ్డి ఇమాన్గౌడ్ మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు ఎండి హబీబ్ మరికల్ ఉపసర్పంచ్ వడ్డే బాలమ్మ తిరుపతయ్య వడ్డే వెంకటస్వామి గుమ్మకొండ రమేష్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పడకల్ గ్రామంలో ప్రొద్దుతిరుగుడు పంటపై స్కీం శిక్షణ 50 మంది రైతులకు అవగాహన

### జిల్లా వ్యవసాయ అధికారి ఉషా

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, పడకల్ గ్రామంలో ఫిబ్రవరి 5వ తేదీన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ స్కీం క్రింద ప్రొద్దుతిరుగుడు పంట సాగు పై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా , అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పద్మజ , ఏడిఏ ఆమనగల్ శోభారాణి , కెవికె శాస్త్రవేత్త హిమబిందు ,పడకల్ గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాఘవేందర్, మాజీ ఎంపిటిసి నరసమ్మ, తలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి , గ్రామ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని, ఏఈఓ శ్రీనాథ్, ఏ ఈ ఓ త్రైలోక్య కూడా హాజరై రైతులకు పంటల సాగు పై మార్గదర్శకాలు అందించారు. గ్రామంలోని సుమారు 20 మంది రైతుల పొలాలను సందర్శించి ప్రొద్దుతిరుగుడు పంట స్థితిని పరిశీలించారు. మొత్తం 50 మంది రైతులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా విత్తనాల ఎంపిక, సరైన విత్తే సమయం, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, పురుగురోగ నియంత్రణ మరియు అధిక దిగుబడి సాధించే ఆధునిక పద్ధతులపై వివరంగా తెలియజేశారు. నూనెగింజల పంటల సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉపయోగకరంగా భావించి వ్యవసాయ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.




## కారు గుర్తు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భాగ్యలక్ష్మి బాలయ్య ను గెలిపిద్దాం

**కల్వకుర్తి ఫిబ్రవరి 05 నేషనలిస్ట్ వాయిస్**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు లో ముమ్మరంగా ప్రచారం జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి కలిగిరి,భాగ్యలక్ష్మి బాలయ్య ఇంటింటి ప్రచారంలో భాగంగా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు ఎనిమిదో వార్డు అభివృద్ధి కావాలి అంటే కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది ఇంటింటి ప్రచారంలో భాగంగా కలిగిరి. భాగ్యలక్ష్మి బాలయ్య మాట్లాడుతూ ఈ కాలనీ సమస్యలు తెలిసిన వ్యక్తినీ ఈ కాలనీవాసిని మన కాలనీలో ఎలాంటివి సమస్యల పరిష్కారం దిశ గా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది,మీ సమస్యలే నా సమస్యలుగా పరిగణలోకి తీసుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు సిసి రోడ్లు రేషన్ కార్డులు మరియు పెన్షన్లు సీసీ కెమెరాలు గురించి ఏర్పాటు విషయంలో కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది మీ సహకారం అందించి మీ అమూల్య మైన ఓటు వేసి కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీ తో గెలిపించ గలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాలనీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్య బిఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అమ్మాయి పల్లి గ్రామ స్కూల్ లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలన చేసిన

### గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్

### గ్రామ ఉప సర్పంచ్ మాధవి మాధవరెడ్డి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో స్కూలులో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలన చేసిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు. గ్రామ సర్పంచు స్కూల్ ఉపాధ్యాయులతో మధ్యాహ్నం భోజనం గురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. పిల్లలకు అందిస్తున్నటువంటి మెనూ ప్రకారం భోజనం గురించి మంచినీటి వసతి గురించి టాయిలెట్స్ గురించి మరియు పిల్లల పరిసరాల పరిశుభ్రత విద్యార్థుల సమస్యలపై పూర్తిగా సమాచారం తీసుకోవడం జరిగింది. స్కూల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు ఎంతమంది టీచర్స్ ఉన్నారు ఉన్న టీచర్స్ ఏ సబ్జెక్టు విద్యార్థులకు బోధిస్తున్నారు అనే విషయాలను పూర్తిగా తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు సర్పంచ్ గారి దృష్టికి తీసుకువచ్చిన కొన్ని విషయాలలో స్కూల్లోని తెలుగు పండితు ఉపాధ్యాయులు లేరు అని సర్పంచ్ కు విద్యార్థులు వివరించడం జరిగింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే దిశగా ముందుకు వెళతానని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితా ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ మాధవి మాధవరెడ్డి, సత్య రెడ్డి, వెంకటేష్, శివ, సుకుమార్, డబ్బా నరసింహ, కవీందర్, దర్గయ్య, అల్లెన, పాషా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఫీల్డింగ్ ఎంచుకున్నా

# ఆర్‌సీబీ కెప్టెన్ స్మృతి మంధాన

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2026 టోర్నీలో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో వడోదర వేదికగా జరుగుతున్న ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్‌సీబీ కెప్టెన్ స్మృతి మంధాన తెలిపింది.'మేం ఈరోజు ముందుగా ఫీల్డింగ్ చేయాలనుకుంటున్నాం. ఈ టోర్నీలో ఇది ఒక ట్రెండ్‌గా మారింది. పిచ్ బాగున్నప్పుడు.. మనం ఎంత స్కోరును ఛేజ్ చేయాలో తెలియడం ఎప్పుడూ మంచిదే. గత మ్యాచ్‌లో ఆడిన జట్టుతోనే మేం బరిలోకి దిగుతున్నాం.ఫైనల్ చేరడం అద్భుతమైన అనుభూతి. ఈ మ్యాచ్‌కు ముందు మాకు మంచి విరామం లభించింది. మొదటి 2-3 రోజులు మేం క్రికెట్ గురించి పెద్దగా ఆలోచించకుండా సరదాగా గడిపాం. గత రెండు మూడు రోజులుగా మళ్ళీ ప్రాక్టీస్ మొదలుపెట్టి నెట్స్‌లో శ్రమించాం. ఫైనల్ అంటే సహజంగానే కొంచెం ఒత్తిడి, ఆందోళన, ఉత్సాహం ఉంటాయి. వాటన్నింటినీ మనం స్వీకరించాలని జట్టులో చర్చించుకున్నాం. ఒత్తిడికి భయపడకుండా వాటిని ఆస్వాదించాలి.ఫైనల్ కోసం ప్రత్యేకంగా ఏం ప్రిపేర్ కాలేదు. సాధ్యమైనంత వరకు విషయాలను సింపుల్‌గా ఉంచుకోవడం మాకు బాగా కలిసొచ్చింది. ఈరోజు కూడా అదే పద్ధతిని అనుసరిస్తాం. ఈ రోజు అందరూ ప్రశాంతంగా ఉన్నారు. కానీ అందరిలో ఉత్సాహం ఉరకలెత్తుతుంది. కచ్చితంగా మేం మైదానంలో అత్యుత్తమ క్రికెట్ ఆడాలి.'అని స్మృతి మంధాన చెప్పుకొచ్చింది.మరోవైపు ఇలాంటి పెద్ద మ్యాచ్‌ల్లో టాస్ ఓడిపోవడమే ఉత్తమమని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ జెమీమా రోడిగ్స్ తెలిపింది. టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ చేయాలనుకున్నామని, కానీ ముందుగా బ్యాటింగ్ చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పింది. 'ఇలాంటి పెద్ద మ్యాచ్‌ల్లో టాస్ ఓడిపోవడమే మంచిది. ఎందుకంటే కొన్నిసార్లు అది మనకే మేలు చేస్తుంది. ఒకవేళ మేం టాస్ గెలిచినా ముందుగా బౌలింగ్‌నే ఎంచుకునేవాళ్ళం. కానీ బ్యాటింగ్ చేయడం పట్ల కూడా సంతోషంగానే ఉన్నాం. మేం మా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.ఫైనల్ గురించి అతిగా ఆలోచించలేదు. మా ప్రణాళికలపై స్పష్టతతో ఉన్నాం. మాకు కలిసొచ్చే విషయం ఏంటంటే.. ఎలిమినేటర్ ఆడిన పిచ్‌పైనే ఆడుతున్నాం. కాబట్టి పిచ్ గురించి మాకు బాగా తెలుసు. ఈ ఫైనల్‌కు అన్ని విధాల సిద్దంగా ఉన్నాం.'అని జెమీమా చెప్పుకొచ్చింది. ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా నాలుగో సారి ఫైనల్ చేరగా.. ఆర్‌సీబీ రెండో సారి ఫైనల్‌కు అర్హత సాధించింది. గత మూడు సీజన్లలో చేజారిన టైటిల్‌ను ఈసారి అందుకోవాలనే పట్టుదలతో జెమీమా సేన ఉండగా.. రెండో టైటిల్ చేజిక్కించుకోవాలని స్మృతి టీమ్ భావిస్తోంది.

## వార్మప్ మ్యాచులో అభిషేక్ శర్మ మధ్యలోనే ఎందుకు వెనుదిరిగాడు?



టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలవ్వకముందే టీమిండియా తన పదును చూపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ రాత్రి సౌతాఫ్రికాతో జరిగిన ఏకైక వార్మప్ మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 వేటను టీమిండియా ఘనంగా ప్రారంభించింది. సౌతాఫ్రికాతో జరిగిన ఏకైక వార్మప్ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా జట్టును 210 పరుగులకే కట్టడి చేసి విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ఫలితం కంటే కూడా భారత ఓపెనర్ల ప్రదర్శన, వారు తీసుకున్న నిర్ణయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. భారత ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఇషాన్ కిషన్ సిక్సర్ల వర్షం కురిపించాడు. కేవలం 20 బంతుల్లోనే 2 ఫోర్లు, 7 భారీ సిక్సర్ల సాయంతో 53 పరుగులు చేసి హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. అయితే తను మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, జట్టులోని ఇతర ఆటగాళ్లకు కూడా ప్రాక్టీస్ లభించాలనే ఉద్దేశంతో 5.4 ఓవర్ల వద్దే రిటైర్డ్ అవుట్?గా వెనుదిరిగాడు. సాధారణంగా వార్మప్ మ్యాచ్‌లలో బ్యాటర్లు తమ ప్రాక్టీస్ పూర్తయినట్లు భావిస్తే ఇతరులకు అవకాశం ఇచ్చేందుకు ఇలా చేస్తారు. ఇషాన్ ఇన్నింగ్స్ చూస్తుంటే వరల్డ్ కప్‌లో అతను సృష్టించబోయే విధ్వంసం ఎలా ఉండబోతుందో క్లియర్‌గా అర్థమవుతోంది. మరోవైపు, పవర్ హిట్టర్ అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో కాస్త తడబడ్డాడు. సాధారణంగా తొలి బంతి నుంచే విరుచుకుపడే అభిషేక్, ఈ మ్యాచ్‌లో బంతిని సరిగ్గా టైమ్ చేయలేకపోయాడు. ఒకవైపు ఇషాన్ కిషన్ బౌలర్లను చీల్చిచెండాడుతుంటే, అభిషేక్ మాత్రం పరుగులు తీయడానికి ఇబ్బంది పడ్డాడు. కేవలం 18 బంతుల్లో 24 పరుగులు (3 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే చేసిన తర్వాత, తను అనవసరంగా బంతులను వృధా చేస్తున్నానని భావించిన అభిషేక్ శర్మ, పెవిలియన్ వైపు అడుగులు వేశాడు. తన వల్ల మిగతా బ్యాటర్లకు సమయం తక్కువ కాకూడదనే ఉద్దేశంతో అతను ఈ నిర్ణయం తీసుకున్నాడు.వార్మప్ మ్యాచ్‌లలో ఒక ఆటగాడు రిటైర్డ్ అవుట్ లేదా రిటైర్డ్ హర్ట్ అవ్వడం వెనుక టీమ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఉంటుంది. భారత్ ఈ మ్యాచ్‌లో గెలుపు కంటే కూడా టాప్-6 బ్యాటర్లు అందరూ క్రీజులోకి వెళ్లి పిచ్‌ను అర్థం చేసుకోవాలని భావించింది. అందుకే ఇషాన్, అభిషేక్ త్వరగా వెనుదిరగడంతో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా వంటి వారికి కూడా తగినంత సమయం లభించింది. సౌతాఫ్రికా బౌలర్లను భారత బ్యాటర్లు ఉతికి ఆరేసిన తీరు చూస్తుంటే, ఈసారి వరల్డ్ కప్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుందని స్పష్టమవుతోంది.




# పాక్ తో ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు

## టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్


మరో రెండు రోజుల్లో టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. అయితే.. ఈ మెగా టోర్నీలో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని పాక్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. పాక్ ప్రభుత్వ నిర్ణయం కారణంగా భారత్, పాక్ మ్యాచ్ పై అనిశ్చితి ఏర్పడింది. తాజాగా భారత్‌తో మ్యాచ్ ఆడమని పాక్ ప్రభుత్వ ప్రకటనపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడమని తాము ఎన్నడూ చెప్పలేదన్నాడు. ఆ జట్టుతో మ్యాచ్ ఆడేందుకు తాము కొలంబో వెళతామన్నాడు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఫ్లైయిన్ టికెట్స్ కూడా బుక్ అయ్యాయని తెలిపాడు. సూర్యకుమార్ ఏం మాట్లాడంటే.. మా వైఖరి చాలా స్పష్టంగా ఉంది. మేము వారితో (పాక్) ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు. మా విమానాలు బుక్ అయ్యాయి. మేము కొలంబోకు వెళ్తున్నాము. మేం మొదట యూఎస్‌తో ఆ తరువాత నమీబియాతో ఆడతాం. ఆ తరువాత కొలంబో వెళతామని సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్ లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడమని మరోసారి పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ప్రధాన షెహబాబ్ షరీఫ్ తెలిపారు. దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందించారు. పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయంతో బీసీసీఐకి ఎలాంటి సంబంధం లేదన్నాడు. ఐసీసీనే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి తాము కట్టుబడి ఉంటామన్నాడు.

## వడోదరలో చెలరేగిన ఢిల్లీ బ్యాటర్లు..





వడోదరలోని బీసీఏ స్టేడియం వేదికగా జరుగుతున్న మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగుతోంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణయం ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ ధాటికి తలకిందులైనట్లు కనిపిస్తోంది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 203 పరుగుల భారీ స్కోరు సాధించి, ఆర్‌సీబీ ముందు 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా లిజెల్ లీ (37) ఆరంభంలోనే సయాలి సత్ఘరే వేసిన ఓవర్‌లో వరుసగా రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మరో ఓపెనర్ షెఫాలీ వర్మ (20) తక్కువ స్కోరుకే అవుట్ అయినప్పటికీ, కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. జెమిమా కేవలం 32 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో 50 పరుగులు పూర్తి చేసి తన క్లాస్ చూపించింది. జెమిమా అవుట్ అయిన తర్వాత కూడా ఢిల్లీ పరుగుల వేగం తగ్గలేదు. లారా వోల్వార్డ్,షెనెల్లే హెన్రీ ఆర్‌సీబీ బౌలర్లను టార్గెట్ చేస్తూ భారీ షాట్లు ఆడారు. 18 ఓవర్లకే 164 పరుగులు చేసిన ఢిల్లీ, చివరి రెండు ఓవర్లలో మరింత దూకుడు ప్రదర్శించి స్కోరును 200 దాటించింది. లారా వూల్‌వార్ట్ 44 పరుగులు చేయగా, షెనెల్లే హెన్రీ 15 బంతుల్లో అజేయంగా 35 పరుగులు చేసింది. ఆర్‌సీబీ బౌలర్లలో లారెన్ బెల్ 4 ఓవర్లలో కేవలం 19 పరుగులే ఇచ్చి కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినప్పటికీ, మిగిలిన వారు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అరుంధతి రెడ్డి ఒక వికెట్ తీసినా 40 పరుగులు ఇచ్చింది. వడోదరలోని కోటంబి స్టేడియం పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. ఇక్కడ 160 పరుగుల స్కోరును ఛేజ్ చేయడమే గగనంగా ఉన్న తరుణంలో, ఆర్‌సీబీ ముందు ఏకంగా 204 పరుగుల లక్ష్యం ఉంది. అంటే ప్రతి ఓవర్‌కు 10 పరుగులకు పైగా రేటుతో బ్యాటింగ్ చేయాలి. రెండో ఇన్నింగ్స్‌లో డ్యూ ప్రభావం ఉంటే బ్యాటింగ్‌కు కొంచెం వెసులుబాటు దొరికే అవకాశం ఉందని కెప్టెన్ స్మృతి మంధాన ఆశిస్తోంది. ఇప్పుడు అంతా స్మృతి మంధాన, గ్రేస్ హారిస్ చేతుల్లోనే ఉంది. ఆర్‌సీబీ వరుసగా రెండో టైటిల్ గెలవాలంటే పవర్‌ప్లేలో భారీగా పరుగులు రాబట్టాలి. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మరిజన్నే కాప్, స్నేహ రాణా, మిన్ను మణిలు ఆర్‌సీబీని అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఢిల్లీ వరుసగా మూడు సార్లు ఫైనల్లో ఓడిపోయింది, ఈసారి 203 పరుగుల భారీ స్కోరుతో తమ మొదటి టైటిల్‌ను ముద్దాడాలని పట్టుదలగా ఉంది.



## వరల్డ్?కప్ ఆడడం నా కల టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ రీ ఎంట్రీలో దుమ్ము దులిపేశాడు. గతేడాది డిసెంబర్?లో గాయపడ్డ తిలక్, ఇటీవలే కోలుకొని టీమ్ఇండియా వరల్డ్?కప్? జట్టుతో చేరాడు. వచ్చీ రాగానే బుధవారం సౌతాఫ్రికాతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్?లో మెరుపులు మెరిపించాడు. 19 బంతుల్లోనే 45 పరుగులు బాదాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తన రికవరీ గురించి మాట్లాడాడు. తాను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదని అన్నాడు. దీనికి ఎంతగానో తోడ్పడిన బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?కు తిలక్ థాంక్స్ చెప్పాడు. ఈ మేరకు బీసీసీఐ అతడు మాట్లాడిన వీడియోను షేర్ చేసింది. 'నిజాయితీగా చెప్పాలంటే, నేను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదు. ఇందుకు బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?కు ధన్యవాదాలు. ప్రపంచ కప్‌లో ఆడటం నా డ్రీమ్ అని ఎప్పుడూ చెబుతుంటాను. నేను మైదానంలోకి రాగేనే అందరూ 'తిలక్ తిలక్' అని అరుస్తున్నారు. అది నేను అస్సలు ఊహించలేదు. ఆ మూమెంట్?ను నేను నిజంగా ఆస్వాదించా. నేను నడుస్తున్నప్పుడు అది నాకు ఉత్సాహాన్నిచ్చింది. ఇషాన్, అభిషేక్?తోపాటు మిగిలిన వాళ్లు బ్యాటింగ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించాను. అందుకే నేనూ భారీ షాట్లు కొట్టగలనని అనిపించింది' అని తిలక్ వర్మ అన్నాడు. 'వార్మప్ మ్యాచ్‌కు ఇంత భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని నేను ఊహించలేదు. స్టేడియం పూర్తిగా నిండిపోయింది. ఇది కేవలం వార్మప్ గేమ్. అయినప్పటికీ అద్భుతంగా అనిపించింది. అందరికీ ధన్యవాదాలు. వాతావరణం నిజంగా అద్భుతంగా ఉంది' అని తిలక్ పేర్కొన్నాడు. వార్మప్ మ్యాచ్‌లో భారత్? తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో టీమ్ఇండియా 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ - అభిషేక్ శర్మ జట్టుకు మంచి పునాది వేశారు. వీళ్ల విధ్వంసానికి టీమ్ఇండియా తొలి ఆరు ఓవర్లలో 80/1కి స్కోర్?తో పటిష్ఠ స్థితికి చేరుకుంది. ఇషాన్ కేవలం 20 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అన్రీచ్ నోకియా వేసిన ఓ ఓవర్లో ఇషాన్ వరుసగా 6, 6, 4, 6 బాదాడు. ఇక తిలక్ వర్మ (45 పరుగులు: 19 బంతుల్లో; 3x4, 3x6), అక్షర్ పటేల్ (35 పరుగులు నాటౌట్; 23 బంతుల్లో 2x4, 2x6), సూర్యకుమార్ (30 పరుగులు; 16 బంతుల్లో 2x4, 2x6), హార్దిక్ పాండ్య (30 పరుగులు; 10 బంతుల్లో 2x4, 3x6), అభిషేక్ (24 పరుగులు; 18 బంతుల్లో 3x4, 1x6) ఆకట్టుకున్నారు.




# శ్రీచిదంబరం గారు..ఓ మంచి కథ

వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వినయ్‌రత్నం దర్శకుడు. చింతా వినీషారెడ్డి, చింతా గోపాలకృష్ణారెడ్డి నిర్మాతలు. ఫిబ్రవరి 6న వంశీ నందిపాటి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఆ వేడుకకు నటి, నిర్మాత నిహారిక హాజరయ్యారు. మనసులోతుల్లో నుంచి పుట్టిన కథలే గొప్పవి అని ఆమె అన్నారు.ఇలాంటి కథలకు తప్పకుండా ఆదరణ లభిస్తుందని అన్నారు.


# అట్లీ, అల్లు అర్జున్ మూవీ

## రష్మిక హీరోయిన్ అంటూ ప్రచారం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం ఎఎ22 ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, దీనిపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటు తున్నాయి. సినిమా గురించి చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో నటించే హీరోయిన్‌ల గురించి మరో క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మరో ముగ్గురు కథానాయికలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించగా, ఇప్పుడు రష్మిక మందన నిజంగానే షూటింగ్‌లో జాయిన్ అయిందన్న వార్త మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రష్మిక పాల్గొంటోందని, అల్లు అర్జున్, జాన్వీ కపూర్, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భ్‌లతో కలిసి కీలక సన్నివేశాల్లో నటిస్తోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. దాదాపు నెల రోజుల పాటు కొనసాగే ఈ షెడ్యూల్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. రమ్యకృష్ణ, యోగిబాబు వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో విజయ్ దేవరకొండ,రష్మిక మందన పెళ్లి వార్తలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటంతో ఈ మూవీపై మరింత ఆసక్తి పెరిగింది. 'పుష్ప' సిరీస్‌లో అల్లు అర్జున్ , రష్మిక జంట బ్లాక్‌బస్టర్ హిట్ ఇవ్వడంతో ఈ కాంబో మళ్లీ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఈ చిత్రంలో రష్మిక నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆమె కెరీర్‌లో చేయని సరికొత్త పాత్రలో, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్స్ కాన్సెప్ట్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కుతుండగా, అల్లు అర్జున్ మల్టిపుల్ క్యారెక్టర్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం.





### 16 ఏళ్ల లోపు వారిని సోషల్ మీడియాకు

# దూరం చేయాలి

## అక్కాచెల్లెళ్ల మృతి ఘటనపై సోనూసూద్ ఆందోళన

సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం యువతను, చిన్నారులను పెను ప్రమాదంలోకి నెడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఆన్‌లైన్ గేమింగ్ కారణంగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ విషాద ఘటనపై ప్రముఖ బాలీవుడ్ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ తీవ్రంగా స్పందించారు. 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించాలని గతంలోనే కోరిన ఆయన.. ఈ తాజా ఘటన నేపథ్యంలో మరోసారి కేంద్ర ప్రభుత్వానికి తన విజ్ఞప్తిని బలంగా వినిపించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.'ఘజియాబాద్‌లో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. వారు హింసకో, పేదరికానికో బలవ్వలేదు.. ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ వ్యసనం సృష్టించిన కనిపించని ఒత్తిడికి బలైపోయారు. నేను మళ్ళీ చెబుతున్నాను.. చదువు కోసం తప్ప, మిగతా అన్ని విషయాల్లో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్‌లను నిషేధించాలి. బాల్యానికి కావాల్సింది సరైన మార్గదర్శకత్వం, ప్రేమ.. అంతే కానీ అల్గారిథమ్స్, స్క్రీన్లు కాదు. ఇది ఎవరినో నిందించడం కోసం కాదు, మన పిల్లలను కాపాడుకోవడం కోసం చేస్తున్న విజ్ఞప్తి. ఈ ఘటనను మరో వార్తగా చూసి మర్చిపోవద్దు.. ఇప్పుడైనా స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది'. అంటూ సోనుసూద్ రాసుకోచ్చాడు.

# మరో జన్మంటూ ఉటే.. దరశకుడిగా పుట్టను: గుణశేఖర్



బలమైన కథలు, భారీ సెట్స్‌లకు పెట్టింది పేరు దర్శకుడు గుణశేఖర్. 'బాల రామాయణం' 'చూడాలని ఉంది', 'ఒక్కడు'లాంటి సినిమాలతో సత్తా చాటిన ఆయన ఇప్పుడు ఈతరం కథతో 'యుఫోరియా' ను తెరకెక్కించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా 'మరో జన్మంటూ ఉంటే దర్శకుడిగా పుట్టను' అని ఇటీవల వ్యాఖ్యానించారు. 'డైరెక్టర్‌గా ప్రతిభ చాటిన మీరు అలా ఎందుకు అనాల్సి వచ్చింది? ట్రోలింగ్ కారణమా?' అని గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ విలేకరి ప్రశ్నించగా.. గుణశేఖర్ సమాధానమిచ్చారు.ట్రోలింగ్ సమస్య కాదు. అది ఎప్పుడూ ఉంటుంది. ఓ దర్శకుడి ఒత్తిడి గురించి చెబుతూ ఆ మాట అన్నాను. డైరెక్టర్ సీటులో కూర్చున్న ఎవరికైనా స్ట్రెస్ తప్పదు. ఏ ఉద్యోగంలోనైనా తృప్తి ఉంటుందిగానీ దర్శకులకు ఉండదు. తృప్తి ఉంటేనే కంటినిండా నిద్రపడుతుంది. అలాంటి నిద్రను 1992లో వదిలేసిన నేను ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నా. మళ్లీ హాయిగా వచ్చే జన్మలోనే నిద్రపోవాలన్న ఉద్దేశంతో డైరెక్టర్‌గా పుట్టను అని అన్నాను' అని వివరణ ఇచ్చారు. భూమిక, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదల కానుంది. తాజా ప్రెస్‌మీట్‌లో భూమిక, గుణశేఖర్ కుమార్తె, నిర్మాత నీలిమ గుణ తదితరులు పాల్గొన్నారు. విలేకరులతో 'యుఫోరియా' టీమ్ పంచుకున్న విశేషాలివీ..హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటనను యథాతథంగా తెరపైకి తీసుకొచ్చారన్న టాక్ వినిపిస్తోంది. ముందుగా కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తీయాలని నిర్ణయించుకున్నా. కానీ, కథ రాయడం మొదలుపెట్టాక అన్ని నగరాల్లోనూ, విదేశాల్లోనూ అలాంటి ఘటనలు జరిగాయి. ఈ సినిమాలోని సీన్స్ వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలను గుర్తుచేస్తాయన్నారు.

# బన్సాలీ మూవీ.. దో దీవానే షెహర్ మే'

బాలీవుడ్ స్టార్ నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో సిద్దాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'దో దీవానే షెహర్ మే'. ఈ చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రయూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అరేంజ్డ్ మ్యారేజ్ సెటప్‌లో కలిసిన ఇద్దరు వ్యక్తులు (శశాంక్ మరియు రోష్ని) మధ్య చిగురించిన ప్రేమ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. శశాంక్ (సిద్దాంత్) తన ఉచ్చారణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రోష్ని (మృణాల్) తన అందం విషయంలో బాధపడుతూ ఉంటుంది. ఇద్దరు అసంపూర్ణమైన వ్యక్తులు ఒకరినొకరు ఎలా అర్థం చేసుకున్నారనేదే ఈ సినిమా. నేటి తరం యువత ప్రస్తుతం ఎదుర్కొంటున్న అభద్రతా భావం, ఒత్తిడి, నిజమైన ప్రేమ వెతుకులాటను ప్రతిబింబించేలా ఈ సినిమాను దర్శకుడు రవి ఉద్యవార్ తెరకెక్కించాడు.తెలుగులో 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాతోనే బాలీవుడ్‌కు పరిచయం అవుతుండటం విశేషం. భన్సాలీ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో ఇలా అరుణ్, జాయ్ సేన్ గుప్తా కీలక పాత్రలు పోషించారు.




# శ్రీవిష్ణు 'మృత్యుంజయ' విడుదల తేదీ ఖరారు

విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త థ్రిల్లర్ మూవీ 'మృత్యుంజయ' విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను ఈ ఏడాది ఫిబ్రవరి 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో రెబా జాన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీవిష్ణు తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో రిలీజ్ డేట్ పోస్టర్‌ను పంచుకున్నారు. "ఫిబ్రవరి 27న 'మృత్యుంజయ' థియేటర్లలో మీ హృదయాలను గెలుచుకోవడానికి వస్తోంది. ఈ థ్రిల్లింగ్ కథతో మిమ్మల్ని కలుస్తాను" అని రాసుకొచ్చారు. హీరోయిన్ రెబా జాన్ కూడా పోస్టర్ షేర్ చేస్తూ, "ప్రతి సమాధానం మరో ప్రాణాంతకమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. ఫిబ్రవరి 27న 'మృత్యుంజయ' సినిమా హాళ్లలోకి వస్తోంది" అని పేర్కొన్నారు.హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలు ఉన్నాయి. గతేడాది విడుదలైన టైటిల్ టీజర్, సినిమా ఒక ఆసక్తికరమైన క్రైమ్ థ్రిల్లర్ అని స్పష్టం చేసింది. ఇందులో రెబా జాన్ ఒక పోలీస్ అధికారి పాత్రలో నటిస్తుండగా, శ్రీవిష్ణు పాత్రపై సస్పెన్స్ కొనసాగుతోంది. టీజర్‌లోని కొన్ని విజువల్స్ ఆధారంగా అతను జైలులో ఖైదీగా కనిపించ వచ్చని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు.ఈ సినిమాను సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి నిర్మిస్తుండగా, రమ్య గున్నం సమర్పిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు. విద్యాసాగర్ సినిమాటో గ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.

> శ్రీవిష్ణు కొత్త సినిమా 'మృత్యుంజయ' విడుదల తేదీ ప్రకటన
> ఫిబ్రవరి 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాక
> క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రెబా జాన్ పోలీస్ అధికారిగా
> శ్రీవిష్ణు పాత్రపై కొనసాగుతున్న సస్పెన్స్
> హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా



# నేటి నుంచి ఓటిటిలోకి రాజాసాహెబ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ హారర్-కామెడీ మూవీ 'ది రాజాసాబ్' ఓటీటీలోకి రాబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం విడుదలైన నెల రోజుల్లోపై ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ అత్యంత భారీ ధరకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోగా.. ఫిబ్రవరి 6 నుంచి ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే ఓటీటీ వెర్షన్‌కి సంబంధించి గుడ్ న్యూస్ తెలిపింది చిత్రయూనిట్. ఈ సినిమా ఎక్స్‌టెండెడ్ కట్‌తో ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రకటించింది. దీంతో థియేటర్‌లో మిస్ అయిన ప్రేక్షకులకి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రభాస్‌ను వింటేజ్ లుక్‌లో చూపిస్తూ మారుతి తెరకెక్కించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి ఆల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096656